

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 17-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 274 రూ॥ 6.00




# చిట్టీ కట్టకు.. చిక్కుల్లో చిక్కుకోకు!

## ముంచుడెక్కువ.. పంచుడు తక్కువ!

- చిట్ కంపెనీల చీటింగ్ రహస్యం.
- బోర్డు పెట్టాలే... చిట్టీలు కట్టించుకోవాలె!
- మునిగిపోయామని బోర్డు తిప్పేయాలే!
- బినామీలకెక్కువ..చిట్టీ దారులకు తక్కువ!

**అధికారులు దగ్గరుండి కంపెనీలకే మేలు చేస్తున్నారు!**

## చిట్ కంపెనీల పేర్లు చూసి మోసపోకు.. బోర్డులు చూసి బోల్తాపడకు!

## బాధితులకు న్యాయం జరగాలని “మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి” తపనపడ్డారు అందుకోసం “జీవో” జారీ చేశారు.

## వరంగల్లో ఇంతవరకు “డిఆర్” లేడు ఇన్చార్జి “డిఆర్” తో ఎందుకు కాలం వెళ్లదీస్తున్నారు?

## వరంగల్ లో వరుస మోసాలు...కంపెనీలు మూసి డైరెక్టర్ల విలాసాలు.

- ఏజెంట్లు చెప్పే మాయ మాటలు వినకు?
- ఒక్కసారి మూట వస్తుందని మురిసిపోకు?
- ఏజెంట్ల మాటలు నమ్మి ఎగిరి గంతేయకు?
- కష్టపడిన సొమ్ము చిట్ కంపెనీ కాకుల పాలు చేయకు?
- గద్దల్లా పొడుచుకు తింటారు!
- రాబందులై పీక్కు తిని పీనుగను చేసే దాక వదలరు?
- అధికారులున్నారు అన్యాయం కానని అనుకోకు!
- చట్టాలు రక్షిస్తాయని నమ్మకం పెట్టుకోకు!
- జనం గోడు వినిపించుకునే తీరిక ఎవరికీ లేదు?
- ముంచేస్తున్నా ముందట పడి ఎవరూ సాయం చేయడానికి రారు!
- ప్రభుత్వ ఆదేశాలనే అధికారులు పట్టించుకోవడం లేదు!
- “జీవో”ను అమలు చేసే దిక్కులేదు?

**హైదరాబాద్, నేటిధాత్రి:**

ఏ చిట్‌ఫండ్ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం..సమస్త కంపనీలు జనం సొమ్మును మింగేయడం తప్ప అన్నట్లే వుంది. గాలికి పోయే కంపను జేబులో పెట్టుకోవడం అంటే చిట్ కంపనీలను ఆశ్రయించడం, కష్టపడి సంపాదించిన సొమ్ము జనం వారి చేతుల్లో పెట్టడం ఒక్కటే. కూర్చున్న చోట నుంచి కదలకుండా, జనం సొమ్ముతో చేసే ఏకైక వ్యాపారం చిట్స్. కడుపు చల్లగా కదలకుండా కూర్చున్న చోటనే జనం సొమ్మును పోగేసుకోవడం తెలిసిన వారు భవితకు బంగారం అంటారు. కలలకు సాకారం అంటారు. జనం సొమ్ము భద్రమని ఆకర్షణీయమైన ప్రకటనలు తయారుచేస్తారు. ప్రచారం చేస్తారు. ఫలానా చిట్ పండ్ కంపనీలో చిట్ వేయడం వల్లేనే ఇల్లు కొన్నానని చెబుతారు. కారుకొన్నానని వీడియో ప్రకటనలు రూపొందిస్తారు. ఆ కంపనీలలో చిట్ వేయడం వల్లనే తమ పిల్లలు ఉన్నత చదువులు చదువున్నారని చెప్పిస్తారు. ఫలాన కంపనీ వల్లనే తమ పిల్లలు విదేశాలకు వెళ్లి అక్కడ ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పిస్తారు. ఇలా లేని ఇల్లూ వాకిలి అంతా ఆ కంపనీ దయే అన్నట్లు ప్రకటనలు తయారు చేసి జనం మీదకు వదిలేస్తారు. ఇదంతా జనం సొమ్ముతోనే సాగిస్తారు. జనాన్ని ఆకర్షిస్తారు. అద్దాలతో కూడిన ఆకర్షణీయమైన కార్యాలయాలు ఏర్పాటు చేస్తారు. హంగూ ఆర్భాటాలు సాగిస్తారు. సెలబ్రెటీలను పిలిపిస్తారు. వారి చేత కార్యాలయాలు ప్రారంభిస్తారు. వారి చేత నాలుగు మంచి మాటలు చెప్పిస్తారు. ఆ సెలబ్రిటర్లదే బాధ్యత అనేలా ప్రకటనలు ప్రచారం నమ్మిస్తారు. ఏజెంట్లను ఏర్పాటు చేసుకుంటారు. ఊరు మీదకు తోలేస్తారు. చిరు వ్యాపారులను టార్గెట్ చేస్తారు. నెల నెల చిట్టీలు కట్టేలా చేస్తారు. సంపాదించిన సొమ్ము ఇంట్లో వుంటే ఏమొస్తుంది? మా కంపనీలో చిట్ వస్తే భవిష్యత్తుకు అక్కరకొస్తాయని చెబుతారు. ఇంట్లో డబ్బులు వుంటే ఖర్చువుతాయని చెబుతారు. అమాయకులు ఆ చిట్ కంపనీని నిమ్మి చిట్ కట్టేస్తారు. నెల నెల చిట్ కట్టినా, అవసరానికి ఆ చిట్ రాదు. ఆ డబ్బులు ఇక జీవితంలో రావు. ఇదీ ఇప్పుడు చిట్ కంపనీలు సాగిస్తున్న అక్రమ దందాలు.

అందుకే సామాన్యులు చిట్ కంపనీలు నమ్మి చిక్కుల్లో పడొద్దు. కష్టపడి సంపాదించిన సొమ్ముకు చిట్ ఫండ్ కంపనీల చేతుల్లో పెట్టొద్దు. ఇంట్లో డబ్బులు వుంటే ఏమొస్తుంది. చిట్ వేస్తే ఒక్కసారిగా మూట వస్తుందని అనుకోవద్దు. ఏజెంట్ల మాటలు అసలే నమ్మొద్దు. తెలంగాణకే తలమానికమైన వరంగల్ జిల్లాలో ఇలా పుట్టగొడుగుల్లా పెట్టి, మూసేసిన చిట్ కంపనీలు అనేకం వున్నాయి. ఒక్క వరంగల్ జిల్లాలోనే వేలాది మందిని మోసం చేశారు. పదుల సంఖ్యలో చిట్ కంపనీలు బోర్డులు తిప్పేశాయి. ఇంకా సక్కదనానికి ఈ కంపనీలు బ్రాంచిల పేరుతో తెలంగాణలోని అన్ని జిల్లాల్లోనూ ఏర్పాటు చేశారు. అక్కడ కూడా అన్ని మూసేసి చేతులెత్తేశారు. ఇలా కొన్ని వేల కోట్ల రూపాయలతో ఉడాయించి శఠగోపం పెట్టారు. కష్టపడిన సొమ్మును ఎగిరిపోయే కాకుల్లాంటి చిట్ కంపనీల్లో పెట్టుబడులు పెట్టి, ఇప్పుడు పదేళ్లుగా తిరుగుతున్నవారు వేలాది మంది వున్నారు. జనం చనిపోతున్నా ఒక్క పైసా ఇవ్వరు. జనం సొమ్ముతో రాబందులుగా మారి పీనుగులను కూడా పీక్కు తినేలా తయారయ్యారు. ప్రైవేటు వ్యక్తుల వద్ద చిట్ వేస్తే భరోసా వుండదని, చిట్ కంపనీలలో వేస్తే అదికారులు చూసుకుంటారని అనుకోవద్దు. చట్టాలు తమను రక్షిస్తాయని ఆశించొద్దు. ఎవరి మీద నమ్మకం పెట్టుకోవద్దు. ఇలా వరంగల్ కేంద్రంగా ఏర్పాటైనే అనేక సంస్థలు మూత బడ్డాయి. కాదు ఆ కంపనీ వ్యక్తులే మూసేసుకున్నారు. దివాళా తీశామని అబద్దాలు చెప్పి, కార్యాలయాలు ఖాళీ చేసుకుంటారు. జనం సొమ్ముతో ఉడాయించి కంపనీ వ్యక్తులు విలాసాలు సాగిస్తున్నారు. జనం సొమ్ముతో కోట్లాది రూపాయలు భూములు కొనుగోలు చేసుకున్నారు. కోట్లాది రూపాయలు పెట్టి ఇండ్లు కట్టుకున్నారు. ఆస్థులన్నీ ఇతర రాష్ట్రాలలో పెట్టుబడులు పెట్టుకున్నారు. చిట్టీలు కట్టిన జనం నరకం చూస్తుంటే జనం సొమ్ముతో కంపనీ వ్యక్తులు స్వర్గాలు చూస్తున్నారు. ఒక వేళ ప్రభుత్వం జోక్యం చేసుకొని జనం సొమ్ము తిరిగి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినా, కోర్టులు చెప్పినా వినేవారు లేరు. జనం సొమ్మును ఇస్తున్న దాఖాలలు లేరు. ఈ మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తర్వాత చిట్ బాదితుల సమస్యలు విని ఒక జీవో జారీ చేసింది. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గతంలో బాధితుల సమస్యలు అనేకం విన్నారు. ఆయన మంత్రి అయ్యాక బాదితులకు న్యాయం జరగాలని తలంచారు. ప్రభుత్వం చేత జీవో జారీా చేయించారు. బాదితులకు సొమ్ము అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. కాని ఏం జరుగుతోంది. అదికారులు సహకరించడం లేదు. నిజమైన బాధితులకు ఇక్కడ కూడా అన్యాయమే చేస్తున్నారు. ప్రభుత్వం ఆదేశాలను అమలు చేస్తున్నట్లు నటిస్తున్నారు. జిల్లా రిజిస్ట్రార్లతో కలిసి నాటకాలు ఆడుతున్నారు. అసలైన బాదితుల స్దానంలో కంపనీకి చెందిన వ్యక్తుల పేర్లు తెరమీదకు తెచ్చి వారి చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. చెక్కులు అందించినట్లు చెప్పుకుంటున్నారు. ఇంత దుర్మార్గం ఎక్కడైనా వుంటుందా? అని నిలదీసే వారులేకుండాపోయారు. జనం సొమ్ముకు అండగా వుండి, వారి సొమ్ము వారికి అందేలా చూడాల్సిన డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కూడా చిట్ కంపనీ చెప్పి వారికే బకాయిల చెక్కులు జారీ చేస్తున్నారు. వరంగల్ జిల్లాలో ఇంత జరుగుతున్నా పట్టించుకున్న ప్రజాప్రతినిదులు లేరు. ఒక రకంగా చెప్పాలంటే వారికి ఇలాంటి సమస్యల మీద అవగాహన లేదు. తెలంగాణ వ్యాప్తంగా చూసుకుంటే కనీసం ఓ పది లక్షల మంది చిట్ కంపనీల బాదితులు వుంటారని సమాచారం. కొన్ని వేల కోట్లరూపాయలు చిట్ కంపనీలు ఎగనామం పెట్టాయన్న సంగతి కూడా నాయకులు తెలియదు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలైన సన్న బియ్యం, కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించేందుకు పోటీలు పడి ముందుకొస్తారు. పెద్ద పెద్ద ఫోటోలు వేయించుకుంటుంటారు. ఇప్పటికైనా అదికార పార్టీ నాయకులు మేలుకోండి. తెలంగాణ ప్రజా ప్రభుత్వం, సిఎం. రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటిశ్రీనివాస్ రెడ్డిలు దేశంలో ఏ ప్రభుత్వం తీసుకోని గొప్ప నిర్ణయం తీసుకున్నారు. ముందు దాని గురించి తెలుసుకోండి. చిట్ ఫండ్ కంపనీలు మోసం చేసిన వారి గోడు వినండి. వారి సొమ్ములు ఇప్పించే ప్రయత్నం కాంగ్రెస్ నాయకులు చేయండి. అదికారుల అవినీతికి పాల్పడకుండా చూసుకోండి. తెలంగాణ వ్యాప్తంగా వున్న పది లక్షల మంది బాదిత కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తారు. పదే పదే కాంగ్రెస్‌ను గెలిపించుకుంటారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఎంత దగ్గరుండి అందించినా జనంలో సానుభూతి రాదు. కాని బాదితుల సొమ్మును తిరిగి ఇప్పిస్తే వారిలో జీవితాంతం కృతజ్ఞత వుంటుంది. జీవితాంతం కాంగ్రెస్‌నాయకులను దేవుళ్లుగా కొలుస్తారు. ఓట్లేసి గెలిపిస్తారు. పైగా బాదితుల గోడు స్వయంగా విన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం గొప్పది. దానిని అమలు చేసే బాధ్యత

- రాజకీయ నాయకులకు ఈ మోసాలు అర్థం కావు?
- అధికారులు దగ్గరుండి తూట్లు పొడుస్తున్నారు?
- అసలైన బాధితులు నిండా మునిగిపోతున్నారు.
- కంపెనీ బినామీలకు సొమ్ములు పంచి చేతులు దులుపుకుంటున్నారు!
- జవాబుదారి తనం గంగలో కలుపుతున్నారు.
- చిట్ కంపెనీలకు ఎందుకు మేలు చేస్తున్నారు?

అదికారులు తీసుకోవాలి. కాని అదికారులు కంపనీ వ్యక్తులకు సాయపడుతున్నారు. బాదితులను మళ్లీ మళ్లీ అన్యాయం చేస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు రంగంలోకి దిగితే తెలంగాణ అంతా కాంగ్రెస్ నాయకులకు జేజేలు కొడుతుంది. ఎన్నికల్లో తిరుగులేని శక్తిగాకాంగ్రెస్‌ను నిలబెడుతుంది. ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. బాదితుల కలలు నెరవేరుతాయి. వారి జీవితాల్లో వెలుగులు నిండుతాయి. కాంగ్రెస్ మీద మరింత నమ్మకం పెరుగుతుంది. కంపనీని నమ్మి, అదికారుల నమ్మి మోసపోయిన బాధితులకు కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచి, ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు గారుస్తున్న అధికారులను గాడిలో పెట్టాలి. జనానికి న్యాయం చేయాలి. హైదరాబాద్ తర్వాత తెలంగాణలోనే అతి పెద్ద నగరమైన వరంగల్‌లో జిల్లాలో పూర్తి స్దాయి డిస్ట్రిక్టు చిట్ రిజిస్ట్రార్ లేదు. ఇన్‌చార్జి డిఆర్‌తోనే కాలం గడుపుతున్నారు. ఇందులోనూ ఏదో మతలబు వుందన్న వార్తలు అనేకం వినిపిస్తున్నాయి. ఇలాంటి లోగుట్టులు బైట పడాలన్నా, బాధితులకు న్యాయం జరగాలన్న కాంగ్రెస్ నాయకులు రంగంలోకి దిగితే అన్నీ తేలుతాయి. రహస్యాలు వీడుతాయి.



# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక



మంగళవారం 17-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 274 రూ॥ 6.00








- ఆయన నాయకత్వం వుంటే రెట్టింపు వార్డుల్లో విజయం సాధ్యమయ్యేది!
- ప్రత్యర్థికి బలం వున్న ప్రాంతాల్లో కూడా ఓట్లు రాబట్టే సామర్థ్యం
- హిందూత్వను బలంగా ముందుకు తీసుకెళ్లగలిగిన నేత
- అంతర్గత విభేదాలున్నా పార్టీని ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం
- కాంగ్రెస్ వైఫల్యాలను గట్టిగా నిలదీసిన నేత
- ప్రత్యర్థులు కూడా ఆయన సామర్థ్యాన్ని అంగీకరించ తప్పదు
- కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీని మలచే చాతుర్యం
- రేవంత్ దూకుడుకు సరైన సమాధానం బండి సంజయ్
- కాంగ్రెస్ స్పీడును నిరోధించగల దిట్ట
- రాష్ట్ర బీజేపీకి దిక్సూచి కాగల సమర్థత బండి సంజయ్ సొంతం


చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# బీజేపీని పీడిస్తున్న బండి సంజయ్ లేని లోటు!!

## రేవంత్‌ను ఢీకొట్టే సత్తా ఒక్క బండి సంజయ్‌కి మాత్రమే సొంతం




**హైదరాబాద్, నేటిధాత్రి:**

ప్రస్తుతం తెలంగాణలో బీజేపీ ఫైర్‌బ్రాండ్ నాయకుడెవరని ఎవరైనా ప్రశ్నిస్తే వెంటనే వచ్చే సమాధానం బండిసంజయ్ అని! ప్రత్యర్థులపై సంచలనాత్మక ఆరోపణలతో గుక్కతిప్పుకోనియకుండా చేసే సామర్థ్యం ఆయన సొంతం. ప్రత్యర్థులు బలంగా వున్న ప్రాంతాల్లోకి చొచ్చుకొని పోయి మరీ ఓటర్లను తనవైపు తిప్పుకోగలిగే సమర్థ నాయకుడు. ప్రస్తుత కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లోఏఐఎంఐఎంకు గట్టి పట్టున్న ప్రాంతంగా పేరుపొందిన కాశ్మీర్‌గడ్డను బీజేపీ ఖాతాలో వేసిన ఘనత బండి సంజయ్‌దే! ఆర్‌ఎస్‌ఎస్/బీజేపీ కార్యకర్తగా తన కెరీర్‌ను ప్రారంభించిన బండి సంజయ్ మూడుసార్లు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ముఖ్యంగా ఆర్ఎస్/బీజేపీ నేపథ్యం కార్యకర్తల సమీకరణతో పాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను దీటుగా ఎదుర్కొని మట్టి కరిపించే రీతిలో వారిని ముందుకు నడిపించిన ఘనత బండి సంజయ్‌కే దక్కుతుంది. కరీంనగర్ కార్పొరేషన్‌లో 66 స్థానాల్లో 30 స్థానాలు బీజేపీ కైవసమయ్యాయంటే అది బండిసంజయ్ ఘనతనే. అంతేకాదు ఇండిపెండెంట్ల సహాయంతో మెజారిటీ సాధించి కరీంనగర్ కా ర్పొరేషన్ పై మొట్టమొదటిసారి కాషాయ జెండాను ఎగురవేయించిన నాయకత్వ పటిమ కూడా బండి సంజయ్‌దే! కరీంనగర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం ఇప్పటివరకు రూ. 1500 కోట్లు ఖర్చు చేసిందని, బీజేపీని గెలిపిస్తే కార్పొరేషన్‌కు మరో రూ. 500 కోట్లు తె ప్పించే బాధ్యత తనదంటూ దూకుడుగా, ఆత్మవిశ్వాసంతో ఆయన చేసిన ప్రసంగాలు ప్రజల్లోకి బాగా చొచ్చుకెళ్లాయి. ఇతర పార్టీల నాయకులు ఇంత ధైర్యంగా హామీలు ఇచ్చినట్టు మనకు కనిపించదు.

నిజానికి బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా వున్నప్పుడు, అంతకుముందు 7%గా వున్న పార్టీ ఓటు షేర్‌ను ఏకంగా 33%కు పెంచగలగడం ఆయనలోని నాయకత్వ పటిమకు నిదర్శ నం. సరిగ్గా ఇదేమాదిరి తమిళనాడులో అన్నామలై తన వాగ్ధాటి ప్రసంగాలతో బీజేపీ ఓటుషేరును గణనీయంగా పెంచగలిగారు. దూకుడు, నాయకత్వ లక్షణాల్లో ఈ ఇద్దరు నేతల్లో సారూప్యతకనిపిస్తుంది. కాగా కరీంనగర్ కార్పొరేషన్‌లో సాధించిన విజయం తెచ్చిన ఉత్సాహంతో ఆయనఈసారి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా ఇదే విధంగా కాషాయ ప్రభంజనాన్ని సృష్టిస్తామని ప్రక టించడ ద్వారా బీజేపీ క్యాడర్‌లో మరింత ఉత్సాహాన్ని నింపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం జీహెచ్ఎంసీని, మూడు కార్పొరేషన్లుగా అంటే... హైదరాబాద్, సైబరాబాద్ (శేర్‌లింగంపల్లి), మల్కాజ్‌గిరిలుగా విడగొట్టిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించడంలో బండి సంజయ్ కీలక పాత్ర పోషించారనడంలో ఎంతమాత్రం సందేహంలేదు. బండి సంజయ్ నాయకత్వశైలి మిగిలిన నాయకులకు భిన్నం. ప్రజలను ఆకట్టుకునే స్థాయి దూకుడు ప్రసంగాలు, మొదటినుంచి పార్టీని నమ్ముకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం ఆయన ప్రధానంగా అనుసరించే వ్యూహం. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో దాదాపు 80% టిక్కెట్లు ఎప్పటినుంచో పార్టీలో పనిచేస్తున్నవారి కే దక్కడానికి ప్రధాన కారణం బండి సంజయ్ చొరవే! ఈసారి పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో "బండి" పూర్తిగా భిన్నమైన రీతిలో ప్రచారం నిర్వహించారు. నగరాలకు, పట్టణాలకు కేంద్రం అందిస్తున్న నిధుల వివరాలు, ప్రధాని మోదీ అజెండాను బాగా ప్రజల్లోకి తీసుకెళ్లగలిగారు. ముఖ్యంగా తనదైన శైలిలో వారికి అర్థమయ్యేలా చెప్పడంలో ఆయన సాధించిన విజయం పార్టీని రెండు కార్పొరేష్లలో మొదటిసారి అతిపెద్ద పార్టీగా అవతరించేలా చేసింది.

పట్టణ స్థానిక ఎన్నికల్లో సత్తా చూపినప్పటికీ, కాంగ్రెస్ (52% వార్డులు), బీఆర్ఎస్ (27% వా ర్డులు)ల తర్వాత మూడోస్థానికే (10.1% వార్డులు) పరిమితం కావడం పార్టీ బలోపేతం కావడానికి ఇంకా చాలాదూరం ప్రయాణించాలన్నది స్పష్టమవుతోంది. బండి సంజయ్ తర్వాత రాష్ట్రానికి పార్టీ అధ్యక్షులుగా జి. కిషన్‌రెడ్డి వ్యవహరించగా ప్రస్తుతం ఎన్. రామచంద్రరావు కొనసాగు తున్నారు. నిజానికి బండి సంజయ్‌ను పార్టీ అధ్యక్ష స్థానం నుంచి తప్పిండం అధిష్టానం చేసిన చారిత్రక తప్పిదంగా పరిగణిస్తున్నారు. ఆయన దూకుడు శైలి పార్టీని ఒకరకంగా పరుగులు పెట్టించిందనే చెప్పాలి. ఇప్పటికీ ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో పార్టీని గతంలో కంటే మెరుగైన స్థితిలో నిలిపారనడానికి కరీంనగర్, నిజామాబాద్‌ల్లో సాధించిన విజయాలే ఉదాహరణ. ఆయన మార్గదర్శకత్వంలో ప్రస్తుత పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు పనిచేయ డంతో కరీంనగర్‌లో మొట్టమొదటిసారి 30 డివిజన్లలో పార్టీ అభ్యర్థులు గెలుపు సాధించారు. ప్రస్తుతం కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా వున్న ఆయన రాష్ట్ర అధ్యక్షపదవికోసం తాను రేస్‌లో లేనని, కేంద్రమంత్రి విధుల్లో కొనసాగుతానని స్పష్టం చేయడం గమనార్హం. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన పార్టీ అధ్యక్షుడిగా వున్నట్లయితే, పార్టీ పరిస్థితి మరోలా వుండేదన్న భావన అంతర్గతంగా చాలామంది నాయకుల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయం. ఇదిలావుండగా పార్టీలో ప్రస్తుతం పాత కాలంనుంచి పనిచేస్తున్నవారు, కొత్తగా పార్టీలో చేరిన నాయకుల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా చెప్పుకోవాలంటే బండి సంజయ్, ఈటెల రాజేందర్ లమధ్య ఇప్పటికీ పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి! 2025లో జరిగిన స్థానిక పంచాయతీ ఎన్నికలకోసం పార్టీ సన్నద్ధమయ్యే ప్రక్రియ సందర్భంగా మళ్లీ వీరిద్దరి మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.బండి సంజయ్ పార్టీ అధ్యక్షుడిగా వున్నప్పుడు కూడా వీరి సఖ్యత ఉప్పు-నిప్పు మాదిరిగా వుండేదన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బండి సంజయ్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగిస్తే వీరిద్దరి మధ్య విభేదాలు మరింత తీవ్రమై, పార్టీకి నష్టం కలుగుతుందని చేస్తున్న కొందరి వాదనలో నిజం లేకపోలేదు! అప్పట్లో బీజేపీలో వున్న సినీతార విజయశాంతి ఒక సందర్భంలో మాట్లాడుతూబీఆర్ఎస్‌తో కుదిరిన రహస్య ఒప్పందం మేరకే బండి సంజయ్‌ను పార్టీ అధ్యక్ష పదవిని తప్పించారని ఆరోపించడం అప్పట్లో సంచలనం సృష్టించింది. అధికార బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారినందుకే ఈ పనిచేశారన్నది ఆమె మాటల్లోని అంతరార్థమని భావించాలి. ఈ పరిణామాలను చక్కదిద్దేందుకే అధిష్టానం పార్టీ స్థిరీకరణ ప్రక్రియలో భాగంగా ఎన్. రామచంద్రరావుకు అ ధ్యక్షస్థానం కట్టబెట్టింది. ఎందుకంటే ఆయన పార్టీలో అజాత శత్రువు మాత్రమే కాదు, ఆర్ఎస్ఎస్‌తో బలమైన సంబంధాలున్న నేత!

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూకుడు వ్యవహారశైలిని అడ్డుకోవాలంటే ఫైర్ బ్రాండ్ బండి సంజ య్ మాత్రమే సరైన నాయకుడన్న అభిప్రాయం వుంది. 2020 జీహెచ్ఎంసీ ఎన్నికలు (48 స్థానాల్లో గెలుపు), తాజా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో (30 డివిజన్లు) విజయసాధన కేవలం బండి సంజయ్ కీలకంగా వ్యవహరించడంవల్లనే సాధ్యమైందని ఈ ప్రాంతాలకు చెందిన పార్టీ కేడర్‌లో స్పష్టమైన అభిప్రాయముంది. గతంలో "ప్రజా సంగ్రామ యాత్ర" పేరుతో బండి సంజయ్ నిర్వహించిన పాదయాత్ర అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కుదిపేసిందని, ఇప్పుడుకాంగ్రెస్‌ను దెబ్బతీయాలంటే అటువంటి యాత్ర అవసరమని పార్టీ క్యాడర్ భావిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన్ను పదవినుంచి తప్పించడంలో ఒక్కసారిగా చల్లారిన ఊపు, మళ్లీ ఈ ప్రజాసంగ్రామ యాత్రతో వచ్చిందని స్థానిక నాయకుల్లో స్పష్టమైన అభిప్రాయం. అం దుకు అన్ని విధాలా సమర్థుడు బండి సంజయ్ మాత్రమేనన్నది వారిలో వ్యక్తమవుతున్న ఏకాభి ప్రాయం. ఇదిలావుండగా పార్టీ అధిష్టానం ప్రస్తుతం బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవితో పాటు, నేషనల్ జనరల్ సెక్రటరీగా కూడా కొనసాగిస్తూ రాష్ట్ర రాజకీయాలపై ఆయన ప్రభావం కొనసాగేలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ప్రస్తుతం ఆయన హైకమాండ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇక్కడ గుర్తుకు తెచ్చుకోవాల్సిన విషయం మరోటుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో కంటే పార్టీ 14% అధికంగా ఓట్లు సంపాదించినా కేవలం ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లోనే గెలవగలిగింది. అదే వీధి పోరాటాలు సమర్థవంతంగా చేయగల బండి సంజయ్ ఉన్నట్లయితే పార్టీ ఎదుగుదల మరో తీరులో వుండేదని వివిధ స్థాయిల్లోని నాయకుల విస్పష్ట అభిప్రాయం.

అధిష్టానం కూడా బండి సంజయ్‌ను తొలగించడంలో ఒక కారణముంది. అప్పట్లో బండి వర్సెస్‌ఈటెల వర్సెస్ ధర్మపురి అరవింద్ క్యాంపుల మధ్య కలహాల కాపురం కొనసాగుతున్న నేపథ్యం లో ఈ పోరాటాన్ని తటస్థీకరించే ప్రక్రియలో భాగంగా జి. కిషన్‌రెడ్డికి పార్టీ రాష్ట్ర పగ్గాలను అప్పగించింది. ఇందుకూ ఒక కారణముంది. "ప్రస్తుత పరిస్థితుల్లో బండి సంజయ్ వంటి దూకుడు కలిగిన నాయకుడివల్ల పార్టీ నష్టపోతున్నది. ఎందుకంటే ఆయన దూకుడు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల ప్రజలు ఉదారవాద నాయకుడిని మాత్రమే అంగీకరిస్తారు" అంటూ కొందరు నాయ కులు హైకమాండ్‌కు నూరిపోయడం కూడా కిషన్‌రెడ్డి నియామకానికి కారణమని చెబుతారు. ఈ తప్పుడు నివేదనతో కేంద్ర నాయకత్వం తక్షణమే స్పందించి, బండి సంజయ్‌ను అధ్యక్ష పదవినుంచి తప్పించినా, ఆయన నాయకత్వ విలువ తెలుసు కనుక నేషనల్ జనరల్ సెక్రటరీగా ప్రమోట్ చేసి, సహాయ మంత్రి పదవిని కట్టబెట్టింది.

2018 నుంచి గమనిస్తే రాష్ట్రంలో బీజేపీ ఒక క్రమానుగత వృద్ధిని నమోదు చేస్తూ రావడం గమనార్హం. ఉదాహరణకు 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీ ఓట్‌షేర్ 7.1% వుండగా 2023 అసెంబ్లీ ఎన్నికల నాటికి దాదాపు రెట్టింపు అంటే 13.9%కు పెరగడం గమనార్హం. ఇదే సమయంలో అసెంబ్లీలో ఒక్క స్థానం నుంచి ఏకంగా ఎనిమిది సీట్లకు ఎగబాకింది. ఇక 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో మొత్తం 17 ఎంపీ స్థానాల్లో 8 సీట్లను గెలుచుకుంది. 2019 నాటి లోక్‌సభ ఎన్నికల ఓట్‌షేర్ 19.5% వుండగా 2024 నాటికి దాదాపు రెట్టింపు 35.1%కు పెరిగింది. రెండు ఎన్నికల మధ్య ఇంతటి పురోగతిని కనబరచిన పార్టీ 2026 స్థానిక ఎన్నికల్లో కేవలం 14% ఓట్లను సాధించి దారుణ పనితీరును ప్రదర్శించింది. అంటే గత లోక్‌సభ ఎన్నిక లతో పోలిస్తే 21% ఓట్లను కోల్పోయింది. 2020 స్థానిక ఎన్నికల్లో సుమారు 13% ఓట్లతో 330 వార్డుల్లో గెలుపొందిన పార్టీ ప్రస్తుతం14% ఓట్లతో 336 వార్డుల్లో గెలవడం గమనార్హం. అంటే 2024 నాటి ఎదుగుదల కొనసాగివున్నట్లయితే ఈ ఎన్నికల్లో ఇంతకు రెట్టింపునకు పైగా వార్డులు గెలుచుకొని వుండేదన్నది అక్షరసత్యం. బండి సంజయ్ దూకుడు వున్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమయ్యేదనేది కూడా పై విశ్లేషణను బట్టి చూస్తే అర్థమవుతుంది.

రేవంత్ దూకుడుకు కౌంటర్‌గా బండి సంజయ్ వ్యవహరించగలిగేవారని ఫలితంగా ఈ మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ పాలనకు ఒక రెఫరెండంగా మార్చేసి, 70 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ విజయాన్ని సమర్థవంతంగా నిరోధించగలిగేవారన్నది పార్టీలో అంతర్గతంగా వ్యక్తమవుతున్న అభి ప్రాయం. అంతేకాదు బండి సంజయ్ కాంగ్రెస్ పలుకుబడిని బాగా తగ్గించగలిగేవారన్నది ఒక విశ్లేషణ. ఇక్కడ ఆయనకు ప్రతికూలతలు కూడా వున్నాయన్నది మరో వర్గం వాదన. ముఖ్యంగాఈటెల రాజేందర్ వర్గం తమకు పలుకుబడి వున్న ప్రాంతాల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి,బండి సంజయ్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించడం ద్వారా ఆత్మహత్యా సదృశ రాజకీయాలకు కారణమయ్యేది. ఇక రెండవది బండి సంజయ్ దూకుడుగా హిందూత్వను ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఏఐఎంఐఎంలు ఏకమై బీజేపీని ఒక బూచిగా చూపించే ప్రయత్నం చేసేవన్నది ఈ వర్గం వాదన. ఈవిధంగా హిందూత్వను ముందుకు తీసుకెళితే, మతతత్వాన్ని ప్రోత్సహించినట్లవుతుందని పార్టీలో అంతర్గతంగా ఈటెల రాజేందర్ వంటి నాయకులు, వాదిస్తున్నారు కూడా! ఈ రెండు వాదనల్లో దేని బలం దానిదే, దేని బలహీనత దానిదే. కానీ అందరూ ఒక్క విషయంలో మాత్రం ఏమాత్రం విభేదించరు. అదే రేవంత్ రెడ్డి అనుసరిస్తు న్న వీధిపోరాట శైలికి బండి సంజయ్ శైలి ఎంతమాత్రం తీసిపోదు. తెలంగాణ అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ నిధుల కేటాయింపు విషయంలో ఆయన ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నేరుగా ఛాలెంజ్ చేయడం విపక్ష నేతల్లో ఆయన్ను ముందు నిలిపింది. తనను తాను బీసీ నేతగా చెప్పు కోవడమే కాదు, దమ్ముంటే బీసీ నేతలను ముందుకు తీసుకురావాలని కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల కు నేరుగా సవాలు చేసిన ఘనత కూడా ఆయనదే! బీజేపీ గెలిస్తే బీసీ నాయకుడిని (57% బీసీలు)ముఖ్యమంత్రిని చేస్తుందని ప్రకటించి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఇరుకున పెట్టారు. ఈ అంశాల ను పరిశీలిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌ను ఢీ అంటే ఢీ అని ఎదురు నిలవాలంటే బండి సంజయ్‌కి మాత్రమే సాధ్యమన్న అభిప్రాయం మెజారిటీ నాయకుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటి కే ఆయన ఉత్తర తెలంగాణ జిల్లాలైన కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలను పార్టీకి పవర్ హౌజ్‌లుగా మార్చేశారు. దక్షిణ, గ్రామీణ తెలంగాణలో పార్టీ ఇంకా బలహీనంగా వుంది. ఈ ప్రాంతాల్లోని 43 మున్సిపాలిటీల్లో పార్టీ ఇంకా ఖాతా తెరవలేదు. ఈ ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఓట్ షేర్ 28.7%. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి పడిన చాలా ఓట్లు ఇప్పుడు బీఆర్ఎస్ ఖాతాలో పడటమే ఈ పుంజుకోవడానికి కారణం! ఇప్పుడు బండిసంజయ్ నాయకత్వంలో బీజేపీపట్టణ కార్పొరేషన్లలో చాలా వరకు బీఆర్ఎస్‌ను వెనక్కి నెట్టేసి రెండోస్థానానికి చేరుకుంది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, మున్సిపల్ ప్రాంతాల్లో ఇంకా బీఆర్ఎస్ తన బలాన్ని కొనసాగిస్తూ రెండో స్థానంలో వుండటం గమనార్హం. ఈ గ్యాప్‌ను పూడ్చే సామర్థ్యం కేవలం బండి సంజయ్‌కు మాత్రమే వున్నదనడంలో ఎంతమాత్రం సందేహం లేదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025

Scan QR to hear and read this news in our Netidhatri

మంగళవారం 17-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 274 రూ॥ 6.00




- Ability to get votes even in areas where the opponents are strong
- A leader who can strongly advance Hindutva
- Ability to take the party forward despite internal differences
- A leader who has strongly denounced the failures of the Congress
- Even opponents must accept his ability
- The ingenuity of shaping the BJP as an alternative to the Congress
- Bandi Sanjay is the right answer to Revanth's aggression
- The courage to stop the speed of the Congress
- Bandi Sanjay has the ability to be a navigator for the state BJP


చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# Bandi Sanjay Deficit Plaguing The BJP!!

## Bandi Sanjay has the ability to defeat Revanth

## His leadership assures the chances of winning double the number of wards

HYDERABAD, NETIDHATHRI:

If anyone asks who the firebrand leader of the BJP is in Telangana right now, the immediate answer that comes is Bandi Sanjay! He has the ability to prevent his opponents from making sensational allegations. He is a capable leader who can penetrate into the areas win over voters where the opponents have strong hold. In the current Karimnagar Corporation elections, the credit for bringing Kashmirgadda, which is known to be a strong hold for AIMIM, to the BJP's account, goes to Bandi Sanjay! Bandi Sanjay, who started his career as an RSS/BJP activist, was elected as the Karimnagar Municipal Corporator three times. In particular, the credit for mobilizing activists with an RSS/BJP background and leading them forward in a way that effectively confronted the BRS and Congress parties goes to Bandi Sanjay. The fact that the BJP won 30 out of the 66 seats in Karimnagar Corporation is due to Bandi Sanjay. Moreover, the leadership that won a majority with the help of independents and hoisted the saffron flag for the first time on Karimnagar Corporation is also due to Bandi Sanjay! His aggressive and confident speeches, in which he said that the Centre has so far spent Rs. 1500 crores on infrastructure development in Karimnagar and that if the BJP wins, he will be responsible for bringing another Rs. 500 crores to the corporation, have resonated well with the people. We do not see leaders of other parties giving such bold promises.

In fact, when Bandi Sanjay was the BJP state president, he was able to increase the party's vote share from 7% earlier to 33%, which is a testament to his leadership skills. In exactly the same way, Annamalai was able to significantly increase the BJP's vote share in Tamil Nadu with his eloquent speeches. These two leaders are similar in terms of aggression and leadership qualities. Meanwhile, with the enthusiasm brought by his victory in the Karimnagar Corporation, he instilled more enthusiasm in the BJP cadre by announcing that he would strengthen the saffron party in the GHCMC elections this time as well. It is noteworthy that he made this announcement in the context of the current Congress government dividing the GHCMC into three corporations, namely... Hyderabad, Cyberabad (Sherlingampalli), and Malkajgiri. There is no doubt that Bandi Sanjay played a key role in BJP emerging as the largest party in the Karimnagar Corporation elections this time. Bandi Sanjay's leadership style is different from the rest of the leaders. His main strategy is to make aggressive speeches that impress the people and give priority to those who have trusted the party from the beginning. The main reason why almost 80% of the tickets in the Karimnagar Municipal Corporation elections went to those who have always been working in the party is because of Bandi Sanjay's intervention!

This time, "Bandi" campaigned in a completely different way in the urban local body elections. He was able to take the details of the funds provided by the Center to cities and towns and the agenda of Prime Minister Modi to the people. His success in making them understand, especially in his own unique style, made the party the largest party in the two corporations for the first time.

Despite showing strength in the urban local body elections, the party has a long way to go to strengthen itself, as it came in third place (10.1% wards) after the Congress (52% wards) and the BRS (27% wards). After Bandi Sanjay, G. Kishan Reddy served as the party president for the state, while N. Ramachandra Rao is currently continuing. In fact, Bandi Sanjay is considered a historical mistake to step down from the party president's post. It must be said that his aggressive style has given the party a run. The successes achieved in Karimnagar and Nizamabad are an example of how he has put the party in a better position than before in the areas he represents. Under his guidance, the current party state president N. Ramachandra Rao worked, and for the first time in Karimnagar, party candidates won in 30 divisions. It is noteworthy that he, who is currently the Union Minister of State for Home Affairs, has made it clear that he is not in the race for the post of state president and will continue to perform his duties as a Union Minister. Many leaders are internally expressing the opinion that if he had been the party president during the 2023 assembly elections, the party situation would have been different. Meanwhile, differences continue to exist between those who have been working in the party for a long time and the leaders who have recently joined the party. In particular, the situation between Bandi Sanjay and Etela Rajender is still a mess! The differences between the two flared up again during the party's preparations for the local panchayat elections held in 2025. It is known that even when Bandi Sanjay was the party president, their friendship was like salt and fire. In this context, there is no lack of truth in the argument of some who are saying that if Bandi Sanjay is given the reins of the state party, the differences between the two will worsen and the party will suffer! At that time, the then BJP film star Vijayashanti created a sensation when she alleged that Bandi Sanjay was removed from the party president's post only because of a secret agreement reached with the BRS. The implication of her words is that she did this because he had become an embarrassment to the ruling BRS. To rectify these developments, the party leadership appointed N. Ramachandra Rao as the president as part of the party's stabilization process. Because he is not only an undisputed enemy in the party, but also a leader with strong ties to the RSS!

There is an opinion that firebrand Bandi Sanjay is the only right leader to stop Chief Minister Revanth Reddy's aggressive behavior. There is a clear view among the party cadres in these areas that the victory in the 2020 GHCMC elections (winning 48 seats) and the recent Karimnagar Municipal Corporation elections (30 divisions) was possible only because of Bandi Sanjay's key role. The party cadre believes that the padayatra organized by Bandi Sanjay in the past under the name of "Praja Sangrama Yatra" shook the then BRS government, and now such a yatra is necessary to damage the Congress. There is a clear view among the local leaders that the momentum that suddenly cooled in removing him from office before the 2023 assembly elections has come back with this Praja Sangrama Yatra. The consensus among them is that Bandi Sanjay is the only one capable of doing that in every way. Meanwhile, the party high command is currently continuing Bandi Sanjay as a Union Minister and also as National General Secretary, and is acting strategically to ensure that his influence on state politics continues. Currently, as per the orders of the high command, he is fully supporting state president N. Ramachandra Rao. Here is another thing to remember. In the 2023 assembly elections, the party managed to win only eight assembly seats despite getting 14% more votes than before. It is the clear opinion of leaders at various levels that if Bandi Sanjay had been there, who could have effectively waged street battles, the party's growth would have been different.

The high command also had a reason for removing Bandi Sanjay. At that time, in the context of the ongoing feud between the Bandi vs. Etela vs. Dharmapuri Arvind camps, the party handed over the reins of the state to G. Kishan Reddy as part of the process of neutralizing this struggle. There is a reason for this too. "In the current situation, the party is losing money because of an aggressive leader like Bandi Sanjay. Because unlike his aggression, the people of some parts of the state will only accept a liberal leader," some leaders say, adding that the high command's disdain for Kishan Reddy's appointment is also a reason for his appointment. The central leadership reacted immediately to this false report and removed Bandi Sanjay from the post of president, but knowing the value of his leadership, it promoted him to the post of national general secretary and made him a minister of state.

· It is noteworthy that the BJP has been registering a steady growth in the state since 2018. For example, in the 2018 assembly elections, the party's vote share in the state was 7.1%, but by the 2023 assembly elections, it had almost doubled to 13.9%. During this time, it had increased from one seat in the assembly to eight seats. In the 2024 Lok Sabha elections, it won 8 out of the total 17 MP seats in the state. While its vote share in the 2019 Lok Sabha elections was 19.5%, it had almost doubled to 35.1% by 2024. The party, which had shown such progress between the two elections, performed abysmally in the 2026 local elections, securing only 14% of the votes. This means that it lost 21% of the votes compared to the last Lok Sabha elections. It is noteworthy that the party, which won 330 wards with about 13% of the votes in the 2020 local elections, is now winning 336 wards with 14% of the votes. This means that if the growth of 2024 had continued, it would have won more than double the number of wards in this election. It is also clear from the above analysis that this would have been possible only if Bandi Sanjay Dookud was present.

The opinion expressed internally in the party is that Bandi Sanjay could have acted as a counter to Revanth Dookud, and as a result, he could have turned these municipal elections into a referendum on Congress rule and effectively prevented the victory of Congress in 70 municipalities. Moreover, one analysis is that Bandi Sanjay could have greatly reduced the influence of Congress. Another group argues that he also has disadvantages here. Especially the Etela Rajender faction, by working against the party in the areas where they have influence, tried to damage the reputation of Bandi Sanjay, which led to suicidal politics. Secondly, this faction argues that in the context of Bandi Sanjay aggressively taking forward Hindutva, Congress, BRS and AIMIM are trying to show the BJP as a sham. Leaders like Etela Rajender within the party are also arguing that if Hindutva is taken forward in this way, it will be like promoting communalism! Each of these arguments has its own strength and each has its own weakness. But everyone does not disagree on one point. That is, Bandi Sanjay's style of street fighting is in no way inferior to the style of fighting followed by Revanth Reddy! His recent direct challenge to Chief Minister Revanth Reddy on the issue of Telangana development and allocation of central government funds has put him ahead among the opposition leaders. Not only did he want to call himself a BC leader, but he also directly challenged the Congress and BRS to bring BC leaders forward if they dared! He put the Congress and BRS in a tight spot by announcing that if the BJP wins, it will make a BC leader (57% BCs) the Chief Minister. Considering these factors, the majority of leaders are of the opinion that only Bandi Sanjay can face Revanth head-on in the upcoming assembly elections. He has already turned the northern Telangana districts of Karimnagar, Nizamabad and Adilabad into powerhouses for the party. The party is still weak in southern and rural Telangana. The party has not yet opened its account in 43 municipalities in these areas. The BRS vote share in these areas is 28.7%. The reason for this surge is that most of the votes that went to the BJP in the 2024 Lok Sabha elections are now in the BRS' account! Now, under the leadership of Bandi Sanjay, BJP has pushed BRS back in most of the urban corporations and has reached the second position. However, it is noteworthy that BRS still maintains its strength in rural and municipal areas across the state and is in the second position. There is no doubt that only Bandi Sanjay has the ability to bridge this gap.



# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025



మంగళవారం 17-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 274 రూ॥ 6.00


## రైతులకు ప్రభుత్వం తీపి కబురు

### సన్నవడ్ల బకాయిలు రూ.514.36 కోట్లు విడుదల



హైదరాబాద్, నేటిధాత్రి:
ధాన్యం రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఖరీఫ్‌లో సన్న వడ్లు కొనుగోలుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను క్లియర్ చేస్తూ రూ.514.36 కోట్ల నిధులను విడుదల చేసింది. క్వింటల్‌కు రూ.500 చొప్పున బోనస్ రూపంలో రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. దీని ద్వారా సుమారు 2.17 లక్షల మంది రైతులు నేరుగా లబ్ది పొందనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మొత్తం 1,939.58 కోట్ల రూపాయల బోనస్‌ను చెల్లించింది. రాష్ట్రంలో సన్న బియ్యం సాగును ప్రోత్సహించడం, రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రాధాన్యంగా .. ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపులు, ఎమ్ఎస్‌పీతో పాటు అదనపు ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఈ నిధుల విడుదలతో పెండింగ్ బకాయిలు దాదాపు పూర్తిగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది. రైతులు తమ బ్యాంక్ ఖాతాలను చెక్ చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత కొనుగోలు కేంద్రాలు, సివిల్ సప్లైస్ శాఖను సంప్రదించాలని అధికారులు సూచించారు. పెండింగ్ బకాయిలు విడుదలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- డేటా సంరక్షణ తదితర అంశాలపై ఆరా
- ఆర్టీజీఎస్‌ను బాబుతో కలిసి సందర్శించిన గేట్స్
- టెక్నాలజీ ఆధారిత సేవలపై బాబు వివరణ

# పౌరసేవల తీరు ప్రశంశనీయం







### ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు బాగున్నాయని ప్రశంసలు



గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ సోమవారం అమరావతిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వంపై బిల్‌గేట్స్ ప్రశంసలు కురిపించారు. 'నైస్, గుడ్, గ్రేట్ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలంటూ గేట్స్ కొనియాడారు. గేట్స్‌పై ఉన్న గౌరవంతో మంత్రి నారా లోకేశ్‌తో సహా నలుగురు మంత్రులను సీఎం చంద్రబాబు గన్నవరం విమానాశ్రయానికి పంపించి స్వాగతం పలికారు. సచివాలయంలో మొదటి బ్లాకులో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బిల్‌గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబును చూడగానే కారు దిగుతూనే 'హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ'.. అంటూ ముఖ్యమంత్రిని పలకరించారు గేట్స్. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సహా ఇతర క్యాబినెట్ మంత్రులను బిల్‌గేట్స్‌కు సీఎం చంద్రబాబు పరిచయం చేశారు. బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ సందర్భంగా తన ఛాంబర్‌లోకి వచ్చిన బిల్‌గేట్స్‌కు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి నిలువెత్తు చిత్రపటాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించారు. శ్రీవారి ప్రాశస్త్యాన్ని, తిరుమల క్షేత్రం గొప్పదనాన్ని బిల్ గేట్స్‌కు వివరించారు సీఎం. గేట్స్ ఫౌండేషన్ బృందంతో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ అనంతరం ఆర్టీజీ సెంటర్‌కు గేట్స్‌ను తీసుకెళ్లారు ముఖ్యమంత్రి. తర్వాత ఆ విభాగం పనితీరును వివరించారు. పాలనా వ్యవహారాలు, విపత్తుల్లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విషయంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని ఏ విధంగా వినియోగించుకుంటున్నా మనే

- చంద్రబాబుతో బిల్‌గేట్స్ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్
- శ్రీవారి విశిష్టతను వివరించిన చంద్రబాబు
- ఇంట్లోని నిలువెత్తు విగ్రహం చూపించిన బాబు
- వ్యవసాయ క్షేత్రం సదర్శించి పంటలపై ఆసక్తి

అంశాన్ని ఉదాహరణలతో సహా వివరించారు ముఖ్యమంత్రి. గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో కుప్పంలో చేపట్టిన సంజీవని ప్రాజెక్టు ప్రోగ్రెస్‌ను ముఖ్యమంత్రి వివరించగా.. దట్స్ నైస్ అంటూ మెచ్చుకున్నారు బిల్ గేట్స్. ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగంపై గ్రేట్ అంటూ గేట్స్ అభినందనలు తెలిపారు. డేటా లేక్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడంపై బిల్ గేట్స్ హర్షం వ్యక్తం చేశారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు తక్కువ ధరకే అందించగలిగితే.. పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని బిల్ గేట్స్ అభిప్రాయపడ్డారు. అమరావతి రాజధాని ప్రణాళికలను.. బ్లూ-గ్రీన్ కాన్సెప్ట్‌ను, అత్యాధునిక పద్ధతుల్లో ఫ్యూచర్ సిటీగా నిర్మిస్తున్న విధానాన్ని తెలుసుకున్నారు. గ్రేట్‌వర్క్ అంటూ రాజధాని మాస్టర్ ప్లాన్‌ను మెచ్చుకున్నారాయన. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎలాంటి ప్రణాళికలతో రాజధాని నిర్మిస్తున్నామనే విషయాన్ని వివరించారు సీఎం. రాజధాని ప్రాంతంలో మొత్తంగా గ్రీన్ ఎనర్జీనే వినియోగించే దిశగా.. ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు బిల్ గేట్స్‌కు చెప్పారు సీఎం. అనంతరం మంత్రులు, సెక్రటరీల సమావేశానికి గేట్స్‌ను తీసుకొచ్చారు సీఎం చంద్రబాబు. ప్రభుత్వ పాలసీలు, కార్యక్రమాలు, లక్ష్యాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఉండవల్లిలోని వ్యవసయా క్షేత్రాన్ని పరివృలించారు. అక్కడ పండించిన పంటలను పరిశీలించి అభినందించారు.





అమరావతి, నేటిధాత్రి:
డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించిన గేట్స్ చంద్రబాబును ప్రశంసించారు. రాజధానిలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుందంటూ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. రాజధాని నిర్మాణ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించగా.. 'గ్రేట్ వర్క్' అంటూ బిల్ గేట్స్ కితాబిచ్చారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించారు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, రాజధాని అమరావతి ప్రాజెక్టుల గురించి బిల్‌గేట్స్ తెలుసుకున్నారు. ఆర్టీజీఎస్‌లోని డిస్‌ప్లే వాల్స్‌పై ప్రజంటేషన్లను పరిశీలించారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానిం చామని సీఎం వివరించారు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ కితాబిచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు గేట్స్‌కు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న తీరునూ పరిశీలించారు. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్‌గేట్స్ ప్రశ్నించగా.. బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో కొనసాగుతున్న సంజీవని ప్రాజెక్టు అమలు గురించి కూడా ఈ సందర్భంగా బిల్‌గేట్స్ ఆరా తీశారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటిస్ లాంటి పరీక్షల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కుప్పంలో అమలు చేసిన సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ 'నైస్' అంటూ కొనియాడారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్‌స్టైల్, ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగు పరిచేలా చూస్తున్నామని సీఎం వివరించారు. అందుకు బిల్‌గేట్స్ 'గ్రేట్' అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలనూ బిల్‌గేట్స్ అడిగి తెలుసుకున్నారు. రాజధాని నిర్మాణ తీరును బిల్ గేట్స్‌కు మఖ్యమంత్రి వివరించగా.. గ్రేట్ వర్క్ అంటూ కొనియాడారు.

## తొర్రూరులో ఇరు వర్గాల బాహాబాహీ



- పరస్పర నినాదాలతో స్వల్ప ఉద్రిక్తత
- బీఆర్ఎస్ ఆధిక్యాన్ని దెబ్బతీసిన ఎక్స్ అఫీషియో
- ఎర్రబెల్లిని అడ్డుకున్న కాంగ్రెస్ కార్యక్తలు
- రగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేసిన ఎస్పీ

మహబూబాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో మేయర్లు, డిప్యూటీ మేయర్‌లు, మున్సిపల్ ఛైర్మన్‌లు, వైస్ ఛైర్మన్‌ల ఎన్నిక పక్రియ కొనసాగుతున్న

12 లో




## కోరం ఉన్నా ఎన్నిక వాయిదా దుర్మార్గం

### తొర్రూరు రాజకీయంపై మండిపడ్డ ఎర్రబెల్లి

మహబూబాబాద్,
తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడిన నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికను వాయిదా వేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన విమర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పరిస్థితులు సజావుగా ఉన్నప్పటికీ ఎన్నికను వాయిదా వేయడం దుర్మార్గమని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజల తీర్పును గౌరవించకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వైఖరిపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. విషయంపై జిల్లా కలెక్టర్‌ను సంప్రదించేందుకు ఫోన్ చేసినా స్పందించలేదని ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. తొర్రూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా నేపథ్యంలో జిల్లా రాజకీయాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## రాష్ట్రవ్యాప్తంగా నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలు





- తెలంగాణ భవన్‌లో 72 కిలోల కేక్ కట్ చేస్తాం
- బిఆర్ఎస్ నేత సాయికిరణ్ వెల్లడి

12 లో

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రం అంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే రోజు కేసీఆర్ పుట్టిన

## బిల్గేట్స్ పర్యటనతో ఏపీకి పెరిగిన ప్రాధాన్యత



- బిల్‌గేట్స్‌కు స్వాగతం పలకడం ఆనందంగా ఉంది
- ఎక్స్ వేదికగా డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్

అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ పర్యటన రాష్ట్రానికి ప్రాముఖ్యతను

12 లో



## ఆహ్వానం ఆనందం

- బిల్‌గేట్స్‌కు ఆహ్వానం పలకడం ఆనందం
- పలు రంగాల్లో ఆయనతో చర్చిస్తున్నాం
- ఎక్స్ వేదికగా ఐటిశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి

అమరావతి, నేటిధాత్రి:
గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం

12 లో

## పాలనలో మెరుగైన సేవలే లక్ష్యం

- ఆర్టీజిఎస్ ద్వారా సేవల విస్తృతి
- ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు వివరణ

అమరావతి, నేటిధాత్రి:
మానవజీవనాన్ని మెరుగుపరిచేందుకు సేవ చేయాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. పరిపాలనలో

12 లో

## హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?'

### చంద్రబాబును పలకరించిన గేట్స్

అమరావతి, నేటిధాత్రి:
గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ స్వాగతం పలికారు.

12 లో

## ప్రత్యేక విమనాంలో గన్నవరం చేరుకున్న గేట్స్

### మంత్రులు, అధికారుల ఘన స్వాగతం

అమరావతి, నేటిధాత్రి:
గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తోపాటు ఆయన ప్రతినిధి బృందం సోమవారం ఉదయం ప్రత్యేక విమానంలో గన్నవరం

12 లో

## కరీంనగర్‌పై బీజేపీ జెండా



- మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఎన్నిక
- డిప్యూటి మేయర్‌గాసునీల్ రావు ఎంపిక
- బీజేపీకి లాభించిన బీఆర్ఎస్ తటస్థ వైఖరి

12 లో

కరీంనగర్, నేటిధాత్రి:
తీవ్ర ఉత్కంఠ రేపిన కరీంనగర్ కార్పొరేషన్‌ను భాజపా దక్కించుకుంది. మేయర్ పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ వేసిన పాచిక పారలేదు. దీంతో కరీంనగర్ పట్టణ మేయర్‌గా ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠాన్ని కమలదళం కైవసం చేసుకుంది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటించారు. మేయర్ పీఠాన్ని దక్కించుకోవడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కరీంనగర్

## కాంగ్రెస్ తీరు దుర్మార్గం

### మండిపడ్డ కేంద్రమంత్రి బండి



12 లో

కరీంనగర్, నేటిధాత్రి:
కరీంనగర్ పట్టణ మేయర్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుసరించిన తీరుపై

## మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

### ఫలితాలపై బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు విశ్లేషణ




హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఎక్కువ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడం పార్టీ బలోపేతానికి సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకు ఇతర పార్టీలు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని రామచందర్ రావు అన్నారు. భైంసాలో బీజేపీ విజయం సాధించకుండా చేయాలని చాలా ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 15 మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టిపోటీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ది రాష్ట్రంలో బీజేపీ ప్రభావం పెరుగుతున్నదానికి నిదర్శనమని రామచందర్ రావు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణ బీజేపీకి ఉత్సాహాన్ని నింపాయని రామచందర్ రావు పేర్కొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ గా తీగల సురేంద్ర వైస్ చైర్మన్ గా బాదం రమేష్




**నాగర్‌కర్నూలు, నేటిధాత్రి:** నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తయ్యాయి మున్సిపల్ చైర్మన్ గా తీగల సురేంద్ర వైస్ చైర్మన్ గా బాదం రమేష్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ ఆర్డీవో సురేష్ బాబు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిలు ఎన్నికల ప్రెసిడెంట్ అధికారులుగా పర్యవేక్షించారు కార్యక్రమం ప్రశాంతంగా క్రమబద్ధంగా సాగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ నూతన చైర్మన్ వైస్ చైర్మన్ కు అభినందనలు తెలిపారు పట్టణ అభివృద్ధి పారిశుద్ధం త్రాగునీరు రోడ్ల మరమ్మత్తుల వంటి కీలక అంశాలపై సమిష్టిగా పని చేస్తామని నూతన కార్యవర్గం హామీ ఇచ్చింది నూతన కొత్త నాయకత్వంతో అభివృద్ధి పనులు మరింత వేగం పంచుకుంటాయని పట్టు జల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణారావు మాజీ కౌన్సిలర్ బాదం సునీత పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# వైభవంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రం లోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలోని శ్రీ రాజ రాజేశ్వరి స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఆదివా రం రాత్రి శివపార్వతుల కల్యా ణ మహోత్సవాన్ని అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి వేద మంత్రాల మధ్య వైభవంగా నిర్వహించినారు. దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి రాజ మణి దంపతులు పట్టు వస్త్రా లు తలంబ్రాలను మంగళ వాయిద్యాల మధ్య తీసుకు వచ్చి స్వామివారి కళ్యాణా నికి అందజేశారు. కళ్యాణ అనంతరం అర్ధరాత్రి శివ పార్వతుల ఉత్సవ విగ్రహా లను ప్రత్యేకంగా అలంకరిం చిన వాహనంలో ప్రతిష్టించి భజనలతో నృత్యాలు చేస్తూ గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ప్రజలు స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి మంగళ హారతులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నమ్ముకున్న వాళ్లకే వెన్నుపోటు పొడిచిన మంత్రి సీతక్క

**ములుగు, నేటిధాత్రి:** నల్లెల్ల కుటుంబానికి చైర్మన్ పదవి ఇవ్వకపోవడం చాలా బాధాకరం ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్ : కొత్త సురేందర్ ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు, సీతక్క విజయానికి నల్లెల్ల కుటుంబం ఎనలేని సేవ చేసి పార్టీ ప్రతిష్టను పెంపొందింప జేసి చివరికి పార్టీ కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబం నల్లేలేదని అన్నారు. ములుగు జిల్లాలో మొట్ట మొదటిసారిగా జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా



నల్లెల్ల కుమార్ అన్నగారి కోడలు నల్లెల్ల భరత్ – స్వాతి కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించారు. నల్లెల్ల కుటుంబాన్ని కౌన్సలర్ గా గెలిపిస్తే చైర్మన్ పదవి కట్టబెడతానని మంత్రి సీతక్క ఇచ్చిన హామీని తుంగలో తొక్కారు.

## ఒకసారి కాంగ్రెస్ నాయకుల్లారా ఆలోచించండి...!

సీతక్కను నమ్ముకున్న నల్లెల్ల కుటుంబానికి వెన్నుపోటు పొడిచిన మంత్రి గారిని మీరు ఏ విధంగా స్వాగతిస్తారో ఇస్తారో ఆలోచించుం కోండి. స్వార్థ రాజకీయాల కోసం మాటలు మూటలు, ముడుపుల కోసం చేస్తున్న మంత్రి సీతక్క రాజకీయాలను గుర్తించండి. కార్యకర్తలారా, నాయకులారా, ప్రజలారా మీ మనస్సాక్షికి తెలుసు ఈరోజు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు సీతక్క గారు ఎవరికి ఇచ్చారో, ఎందుకు ఇచ్చారో అర్థం చేసుకోండి. నల్లెల్ల కుటుంబానికి చైర్మన్ పదవి ఇవ్వాలని ములుగు జిల్లా మొత్తం కోరుకున్న సీతక్క మాత్రం ఆశీర్వదించకుండా ఆ కుటుంబానికి వెన్నుపోటు పొడిచారు. కేవలం ముడుపులు లేవనే కారణంతో నల్లెల్ల కుటుంబానికి సీతక్క ద్రోహం చేసిందని గుర్తించండి. ముడుపుల కోసం నల్లెల్ల కుటుంబానికి ద్రోహం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని గుర్తించండి. పార్టీ ప్రచారాల్లో నల్లెల్ల కుమారస్వామి కుటుంబానికి చైర్మన్ పదవి ఇస్తానని హామీలు ఇచ్చిన మాటలు నీటి మూటలు చేశారు. సీతక్కను నమ్ముకున్న నల్లెల్ల కుటుంబానికి వెన్నుపోటు పొడిచిన మంత్రి గారిని మీరు ఏ విధంగా ఏకీభవిస్తున్నారో ఆలోచించండి . స్వార్థతో మంత్రి సీతక్క చేస్తున్న రాజకీయాలు మానుకోవాలి. నిన్నే నమ్ముకున్న కుటుంబానికి మాట ఇచ్చి మాట తప్పిన మంత్రి సీతక్క మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అభివృద్ధి పనులు ఎలా చేస్తుంది అనే విషయం ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్ పార్టీ నాయకులారా, ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి ఆ పార్టీలో రేపు మీ పరిస్థితి కూడా అలాగే ఉంటుంది. ప్రజల కోసం అహర్నిశలు తప్పించిన నల్లెల్ల కుటుంబానికి జరిగిన అన్యాయం రేపు మీ ముందుకు కూడా వచ్చే వరకు చూసుకోకండి, మంత్రి సీతక్క రాజకీయ చతుర్దత ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోండి. ప్రతిపక్ష పార్టీలో ఉన్న మున్సిపల్ కౌన్సిలర్ నైనా నాకు నల్లెల్ల కుటుంబం పై సానుభూతి ఉంది. కానీ కుటుంబమంతా మంత్రి గారి కోసం అహర్నిశలు తప్పించి, శ్రమించి అన్ని త్యాగాలు చేసిన కుటుంబానికి సీతక్క గారు చేసింది ఏముంది. ఈ విషయాన్ని గ్రహించండి మీరు కూడా ఆలోచించండి ఆచరణకు రండి.

# కాంగ్రెస్ బిజెపి లపై నిప్పులు చేరిన ఉప్పల వెంకటేష్.

**ఆమనగల్, నేటిధాత్రి:** కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆమనగల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా టిఆర్ఎస్ లో గెలిచిన పత్య నాయక్ కాంగ్రెస్ లోకి వెళ్లి మున్సిపల్ చైర్మన్ గా అవ్వడం తో బీఆర్ఎస్ ఓట్లతో గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లడంతో ఆమనగల్ పట్టణంలో అభ్యర్థులను గెలిపించడానికి కష్టపడిన ఉప్పల వెంకటేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ బిజెపి లు కలిసి రాజకీయ వ్యభిచారం చేశాయని తీవ్రంగా విమర్శించారు రాజ్యాంగానికి విరుద్ధంగా ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం ఏంటి అని మందలించారు.మీకు చేతనైతే మీ అభ్యర్థులను గెలిపించుకోండి అంతేకానీ ఇలా పక్క పార్టీల నుండి గెలిచిన అభ్యర్థులను లాక్కోవడం సరైనది కాదు అని అన్నారు. టిఆర్ఎస్ లో గెలిచిన నేను రాజీనామా



చేపిస్తాను. చాతనైతే మీరు కూడా రాజీనామా చేసి మీ అభ్యర్థులను గెలిపించుకొని చూపించమని సవాలు చేశారు.

# ఈ ప్రాంతాన్ని మీకు అభివృద్ధి చేయాలనిపిస్తే ఒక ఫ్యాక్టరీ తీసుకురండి

- క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పీఠం పై గులాబీ జెండా ఎగరడం పక్కా.....
- ఖాకీ బట్టలు వేసుకొని కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్లు వ్యవహరించకండి..
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, ఏఐటియుసి అధ్యక్షులు సీతారామయ్య
- సిపిఐ పార్టీ డబ్బుకు ప్రలోభాలకు లొంగదు...
- చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** చెన్నూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలంటే ఈ ప్రాంతానికి ఒక ఫ్యాక్టరీ తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించేలా చొరవ తీసుకోవలె తప్ప రాజ్యాంగబద్ధంగా గెలుపొందిన కౌన్సిలర్లను కొనుక్కోవాలని చూడకూడదని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మంత్రి



వివేక్ వెంకటస్వామి కి సూచించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నివాసంలో నూతనంగా గెలిచిన బిఆర్ఎస్, సిపిఐ పార్టీలకు చెందిన 14 మంది కౌన్సిలర్లు, సిపిఐ నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం ఉన్న నేపథ్యంలో బిఆర్ఎస్, సిపిఐ పార్టీల కాన్సిలర్లను మున్సిపల్ కార్యాలయం కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని, ఈరోజు ఒక దుర్దినంగా మిగిలిపోతుందని అన్నారు. పోలీసులు ఖాకీ బట్టలు వేసుకొని కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేత ఎన్నుకోబడిన 14 మంది కౌన్సిలర్లను ప్రమాణ స్వీకారానికి తీసుకెళుతున్న నేపథ్యంలో పోలీసులు అడ్డుకోవడం ఒక దుశ్చర్యలా ఉందని అన్నారు. మా కౌన్సిలర్ల ఇండ్లలోకి పోలీసులు ఎందుకు వెళ్తున్నారో వివరణ ఇవ్వాలని అన్నారు. ఈరోజు ఎన్నిక వాయిదా పడాలని మంత్రి వివేక్ ఆదేశాలు ఇచ్చినట్లు ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకుల తీరు కనబడుతుందని దుయ్యబట్టారు. మంత్రి ఈ ప్రాంతానికి కొత్త సాంప్రదాయం తీసుకొస్తున్నారని అన్నారు. 22 స్థానాలకు గాను 14 స్థానాలు కైవసం చేసుకుని చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పదవులకు అర్హులై ఉండి కూడా కాంగ్రెస్ నాయకుల తీరు, పోలీసుల తీరుతో ప్రమాణ స్వీకారానికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్, సిపిఐ పార్టీల పక్షాన ఖండిస్తున్నామని మంగళవారం జరగనున్న ఎన్నిక సజావుగా జరిగేలా అధికారులు అందరూ సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్, రామగుండం పోలీస్ కమిషనర్ కు వినతి పత్రాలు సైతం అందిస్తామని తెలిపారు. పొత్తు ధర్మాన్ని వీడమని, సిపిఐ పార్టీ డబ్బుకు ప్రలోభాలకు లొంగదని ఎట్టి పరిస్థితుల్లోనైనా క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీకి మద్దతుతోనే ముందుకు వెళ్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్,ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు స్పష్టం చేశారు.

# న్యాయవాదుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా విధులను బహిష్కరించిన న్యాయవాద సంఘాలు

## రక్షణ చట్టం తేవాలని రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల డిమాండ్



**వరంగల్, నేటిధాత్రి:** సోమవారం నాడు హన్మకొండ, వరంగల్‌హౌ బార్ అసోషియేషన్ల ఆధ్వర్యంలో న్యాయవాదులపౌ మీద వరుసగా జరుగుతున్న దాడులకు, హత్యలకు నిరసనగా కోర్టు గేటు ముందుహౌ బైఠాయించారు. ఆదివారం నాడు న్యాయవాది ఖాదీర్ ను హైదరాబాదులో కొంతమంది హత్య చేసిన నేపథ్యంలోహౌ న్యాయవాదులు వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ గార్ల ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించిహౌ ఆందోళన చేశారు. .ఇట్టి సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ ప్రసంగిస్తూ...న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యలు అత్యంత ఆందోళన కలిగించే విషయం అని పేర్కొన్నారు.



న్యాయవాదులు న్యాయవ్యవస్థలో ముఖ్యమైన స్తంభమని, వారు భయభ్రాంతులకు లోనై పనిచేయాల్సిన పరిస్థితి రావడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామం కాదని అన్నారు. చేవెళ్ల లో మహిళా న్యాయవాది స్వప్న హత్య, అత్తాపూర్ లో న్యాయవాది మహమ్మద్ ఖాదీర్ హత్య వంటి ఘటనలు న్యాయవాదుల భద్రతపై తీవ్రమైన సందేహాలు కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాది పై దాడి అంటే అది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని, అది న్యాయవ్యవస్థపై దాడి అని స్పష్టం చేశారు. అదేవిధంగా హన్మకొండ బార్ అధ్యక్షులు పులి సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే ప్రత్యేకంగా న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే పార్లమెంటు లో ప్రవేశపెట్టి చట్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదుల భద్రతకు కఠినమైన చట్టపరమైన రక్షణలు, వేగవంతమైన దర్యాప్తు, ప్రత్యేక న్యాయస్థానాలు అవసరమని సూచించారు. న్యాయవాదుల ఐక్యతే ఈ పోరాటానికి బలం అని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా నిలవాలంటే న్యాయవాదులకు భద్రత కల్పించడం అత్యవసరమని .రక్షణ చట్టాన్ని కోరుతూ ఉద్యమ రూపం తీసుకోవడానికి ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు "న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలి", "న్యాయవాదుల రక్షణే న్యాయవ్యవస్థ రక్షణ" అంటూ నినాదాలు చేశారు. న్యాయవాదుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, దాడులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి నిరసన కార్యక్రమం అనంతరం ప్రతినిధులు వరంగల్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లగా, కలెక్టర్ గారు అందుబాటులో లేకపోవడంతో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మిహౌ మరియు హనుమకొండ జాయింట్ కలెక్టర్ గార్లను కలిసి భారత రాష్ట్రపతికి న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టం అమలు చేయాలనే డిమాండ్ తో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ బార్ ఉపాధ్యక్షులు ఎం.జయపాల్, సి ఎచ్ రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శులు డి. రమాకాంత్, కొత్త రవి, సంయుక్త కార్యదర్శులు ముసిపట్ల శ్రీధర్, ఎం కె అంబేద్కర్ , గ్రంథాలయ కార్యదర్శులు గుండా కిషోర్, కాటబోయిన వెంకటేష్,క్రీడా సాంస్కృతిక కార్యదర్శులు నలిగంటి శివ ప్రసాద్, సి మల్లేష్, హనుమకొండ కోశాధికారి చింత సాంబశివరావు, కార్యవర్గ సభ్యులుహౌ ఆశీర్వాదం,మడిపెల్లి మహేందర్ ,మర్రి రాజు, జటోతు రవి మరియు సీనియర్, జూనియర్ మరియు మహిళా న్యాయవాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు. .



# నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్

- అట్టహాసంగా ప్రమాణస్వీకార మహోత్సవం...
- మోడల్ నర్సంపేటగా అభివృద్ధి చేస్తా..
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి..
- అందరి సహకారంతో అభివృద్ధి చేస్తా..



వైస్ చైర్మన్ గా గంధం నరేందర్

**నర్సంపేట,నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపాలిటీ చైర్పర్సన్ గా 25 వ వార్డు కౌన్సిలర్ పెండెం శ్రీలక్ష్మి, వైస్ చైర్మన్ గా 7 వ వార్డు కౌన్సిలర్ గంధం నరేందర్ లు ప్రమాణ స్వీకారం చేశారు. చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లను కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ఆథరైజ్డ్ అధికారి, నర్సంపేట ఆర్డీవో పోలం ఉమారాణి ధ్రువీకరించారు. నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్, వైస్ చైర్మన్, పాలకవర్గానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ 30 స్థానాల్లో 21 సీట్లు గెలుచుకొని అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తి సంఖ్య బలంతో చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పదవులు దక్కించుకుంది. అంతకు ముందు పాలకవర్గ సభ్యులచే నర్సంపేట రెవెన్యూ డివిజనల్ అధికారి ఉమారాణి, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ నూతన పాలక వర్గ సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శాలువాలు పూల బొకేతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ శాఖ అధికారులు,వివిధ శాఖల అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, పట్టణ

ప్రజల ఆనందాలతో నర్సంపేట మున్సిపాలిటీ కోలాహలంగా మారింది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ వార్డు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నర్సంపేట పట్టణాన్ని మౌలిక వసతులతో పాటు అభివృద్ధి పథకాలతో మోడల్ పట్టణంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పట్ల సంక్షేమ పథకాల అభివృద్ధిపై విశ్వాసంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వారి విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఎలాంటి పక్షపాత వైఖరి లేకుండా పార్టీలకతీతంగా నర్సంపేట పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మాధవరెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ఏర్పడ్డాక మూడు పర్యాయాలు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో రెండు సార్లు కాంగ్రెస్ పార్టీకి పట్టణ ప్రజలు పట్టంకట్టారని పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు మౌలిక వసతులతో పాటు సంక్షేమ అభివృద్ధిని విశ్వాసంతో పూర్తిస్థాయిలో చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా 25 వ వార్డు కౌన్సి లర్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ నామినేషన్ వేయగా 30 వార్డు కౌన్సిలర్ మాదాసి రవి ప్రతిపాదించగా నాలుగవ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి బలపరిచారు. వైస్ చైర్మన్ గా 7 వ వార్డు కౌన్సిలర్ గంధం నరేందర్ నామినేషన్ దాఖలు చేయగా 24వ వార్డు కౌన్సిలర్ బత్తిని రాజేందర్ ప్రతిపాదించగా 6 వ వార్డు పొన్నం నరసింహారెడ్డి బలపరిచారు. చైర్మన్ వైస్ చైర్మన్ ల పోటీకి ఎవరు లేకపోవడంతో వారి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిని ఆర్డిఓ ఉమారాణి ప్రకటన చేశారు.



## మోడల్ నర్సంపేటగా తీర్చిదిద్దుతాం..


నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మోడల్ నర్సంపేట గా తీర్చిదిద్దుతానని చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. పట్టణంలోని అన్ని వార్డులలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులతో



చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్

సమన్వయంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. ఇటీవల విలీనమైన గ్రామపంచాయతీలను పట్టణ స్థాయిలోనే అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే మాధవరెడ్డి లక్ష్యం అని చెప్పారు. గతంలో కంటే ఇప్పుడు పట్టణ ప్రజల అభివృద్ధికి భారం పెరిగిందని ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ స్పష్టం చేశారు. తన చైర్మన్ పదవికి పూర్తిస్థాయిలో సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, వార్డు కౌన్సిలర్లకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వేముల సంధ్య సాంబయ్య గౌడ్,ఎలకంటి విజయ్ కుమార్,కొత్తకొండ మేఘన,కొంపల్లి వీణ,ముత్తినేని వెంకన్న,పొన్నాల మనిషా, చీకటి స్వరూప,ఇస్లావత్ రామ గోపి,భూక్య మత్రు రాథోడ్,ఏపూరి శ్రీనివాస్ రెడ్డి,అయూబ్ ఖాన్,శ్రీ రామోజీ రోజారాణి,బాణాల ప్రసన్న,వేల్పుల శ్రీలత,ములకల వినోద,రాయిడి కీర్తి దుష్యంత్ రెడ్డి,బానోతు నవీన్ నాయక్,బూస శిరీష,దొమ్మాటి రమ్య సంతోష్ గౌడ్,శివరాత్రి స్వామి,మండల శ్రీదేవి, హనుమకొండ శ్రీధర్,జూలూరి రోజా రాణి గౌడ్,దొంగల రజిత తో పాటు నర్సంపేట ఎమ్మార్వో రవిచంద్ర రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో భూమి కోల్పోయిన రైతు ఆవేదన.



**ముత్తారం, నేటిధాత్రి:** మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన గొర్రె మహేష్ తండ్రి స్వామి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.మండలంలో రోడ్డు విస్తరణలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే లో భాగంగా లక్కారం గ్రామ శివారులోని నా సొంత భూమి 408 సర్వే నెంబర్ లో తన యొక్క సొంత భూమిని రోడ్డు విస్తరణ నిమిత్తం తీసుకున్నారని ఇట్టి భూమిలో పైప్ లైన్లు బోర్లు ఉండేవన్నారు నష్టపరిహారం లో భాగంగా డబ్బులు చెల్లించాల్సి ఉండగా రెండు కిలోమీటర్ల మేర ఉన్న పైప్ లైన్లకు ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న నామమాత్రంగానే పరిశీలిస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మాకు న్యాయం చేయగలరని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# శివరాత్రి పర్వదినం జాగరణ భక్తజనం





- కళ్యాణోత్సవంలో పాల్గొన్న డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు
- గణపురం సీఐ కరుణాకర్ ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు
- ఏవి ఎల్ఎన్ రావు పావన రాజ్యలక్ష్మి దంపతులు..
- భక్త జనసంద్రంగా మారిన కోటగుళ్ల ప్రాంగణం..
- కోటగుళ్ళ లో ఘనంగా శివరాత్రి మహాజాగరణ..
- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన...
- నేత్రపర్వంగా శివ కళ్యాణ మహోత్సవం...
- ఎమ్మెల్యే గండ్ర ఎమ్మెల్సీ సిరికొండ..
- కళ్యాణ క్రతువులు నిర్వహించిన....

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోటగుళ్ళు ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి .కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి, భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు విజయ దంపతులు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి దంపతులు గణపురం సిఐ కరుణాకర్ దంపతులు గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ , గణపురం రెండవ ఎస్ఐ గైకవాడ అమూల్య లుకోట గుళ్ళను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో కళ్యాణోత్సవ క్రతువులను అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతులు, నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు మఠం గంగాధర్, శివశ్రీ మల్కమటం శివశ్రీ ప్రత్య గాత్మ, జూలపల్లి నాగరాజులు నిర్వహించగా కళ్యాణోత్సవ కార్యక్రమానికి లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ఆలయ పోషకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లుపాల్గొన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమానంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల పాఠశాలల నుండి, విద్యార్థులు కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి జాగరణ ఉత్సవాల్లో పాల్గొని మంచి ప్రతిభను కనపరిచారు. ముఖ్యంగా కూచిపూడి భరతనాట్యం బృందాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. కనివిని ఎరగని రీతిలో కోటగుళ్లలో శివరాత్రి జాగరణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణపురం సిఐ కరుణాకర్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్, రెండవ ఎస్ఐ అమూల్య ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు సకల సౌకర్యాలు. కల్పించారు.

# కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో వైస్ చైర్మన్ ఒప్పందం సక్సెస్.





**కల్వకుర్తి, నేటిధాత్రి:** కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లుగా గెలిచిన అభ్యర్థులలో వైస్ చైర్మన్ రగడ పంచాయితీ అర్ధరాత్రి వరకు సాగింది.నాకు కావాలి అంటే నాకు కావాలి వైస్ చైర్మన్ అంటూ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి తో చర్చలు జరిపారు. చివరకు 17వ వార్డు అభ్యర్థి షాన్వాజ్ ఖాన్ రెండు సంవత్సరాలు వైస్ చైర్మన్ గా చేయాలనీ, మిగతా మూడు సంవత్సరాలు 16వ వార్డు కౌన్సిలర్ లలిత వైస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు అప్పగించేలా చర్చలు సాఫీగా జరిగింది.మొత్తం మీద వైస్ చైర్మన్ ఒప్పందం సక్సెస్ ఫుల్ గా సాగిందని చెప్పవచ్చు. అందుకే ముందుగానే మాట్లాడుకున్నట్టు నేడు మున్సిపల్ కార్యాలయంలో ఎటువంటి హడావిడి లేకుండా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సాగింది.మొత్తం మీద చైర్మన్ గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ గా షాన్వాజ్ తో పాటు మిగతా కౌన్సిలర్ లు ప్రమాణ స్వీకారం చేశారు.


## వనపర్తి జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో నూతన చైర్మన్ లు వైస్ చైర్మన్ లు కౌన్సిలర్లు ప్రమాణ స్వకారం

ప్రత్యేక అధికారుల సమక్షంలో ప్రమాణ స్వకారం

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలలో వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత పురపాలక సంఘాల్లో కొత్త మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటు అయినది సోమవారం నాడు పురపాలక సంఘాల కార్యాలయాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ప్రత్యేక అధికారుల సమీక్ష ములో కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్ల చే ప్రమాణ స్వీకారశీ నిర్వహించారు. అనంతరం చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నికల పరోక్షంగా నిర్వహించారువనపర్తి మున్సిపాలిటీ లో ఆర్డీవో సుబ్రహ్మణ్యం ప్రత్యేక అధికారిగా వ్యవహరించినూతనంగాఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నికలను నిర్వహించారు సభ్యుల మద్దతుతో 33వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మిడిదొడ్డి మాధవి చైర్పర్సన్గా 10వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ గురకొండ మధుసూదన్ గౌడ్ వైస్ చైర్పర్సన్గా ఎన్నికైనట్లు ప్రకటించారు పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ గా శ్రీనివాస్ గౌడ్ పెబ్బేరు మున్సిపాలిటీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించినూతన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం చైర్పర్సన్ వైస్ చైర్పర్సన్ ఎన్నికలను నిర్వహించారు సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కౌన్సిలర్ అక్కి శ్రీనివాస్ గౌడ్ చైర్పర్సన్గాకాంగ్రెస్ కౌన్సిలర్ సుమిత్ర పరమయ్యగారి వైస్ చైర్పర్సన్గా ఎన్నికైనట్లు ప్రకటించారుకొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ గా అరుణ పోతులపల్లికొత్తకోట మున్సిపాలిటీలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ప్రత్యేక అధికారిగా వ్యవహరించి, నూతన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం చైర్పర్సన్ వైస్ చైర్పర్సన్ ఎన్నికలను నిర్వహించారు సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కౌన్సిలర్ అరుణ పోతుల పల్లి చైర్పర్సన్గాకాంగ్రెస్ కౌన్సిలర్ పి పల్లవి వైస్ చైర్పర్సన్గా ఎన్నికైనట్లు ప్రకటించారుఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గా నాగమణి.ఆత్మకూరు మున్సిపాలిటీలో డి ఎల్ పి ఓ రఘునాథ్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించి, నూతన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం చైర్పర్సన్ వైస్ చైర్పర్సన్ ఎన్నికలను నిర్వహించారు సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కౌన్సిలర్ జీ నాగమణి చైర్పర్సన్గాకాంగ్రెస్ కౌన్సిలర్ ఎం శ్రీనివాసులు వైస్ చైర్పర్సన్గా ఎన్నికైనట్లు ప్రకటించారుఅమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ గా జింక సువర్ణ అమరచింత మున్సిపాలిటీలో జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించినూతన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారుఅనంతరం చైర్పర్సన్ వైస్ చైర్పర్సన్ ఎన్నికలను నిర్వహించారు సభ్యుల మద్దతుతో బీఆర్ఎస్ కౌన్సిలర్ జింక సువర్ణ చైర్పర్సన్గా కాంగ్రెస్ కౌన్సిలర్ జి రాధ వైస్ చైర్పర్సన్గా ఎన్నికైనట్లుప్రకటించారుకార్యక్రమంలో ఆయా మున్సిపాలిటీల కమిషనర్లుతహసిల్దార్లు ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం కప్ బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పాత ఇస్సిపేట్ గ్రామ క్రీడాకారుడు అఖిరానంద్



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం లోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పసరగొండ స్వామి, సుమలత కుమారుడు పసరగొండ అఖిరానంద్ ఈ నెల 7వ తేదీన జిల్లాలోని అంబేద్కర్ స్టేడియం లో జిల్లా యువజన క్రీడా , బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యవర్యంలో క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు, ఈ క్రమంలో అఖిరానంద్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్టు అసోసియేషన్ బాధ్యులు అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రావు ప్రధాన కార్యదర్శి సంగి చరత్, కోశాధికారి సౌదరి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి పాడుగుల శివకుమార్, జిల్లా యువజన క్రీడాల అధికారి చిర్ర రఘు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ నెల 20నుండి 23వరకు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలు నిజామాబాదు లో జరుగుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్యేశించి అఖిరానంద్ మాట్లాడుతూ.. నన్ను క్రీడాలో ప్రోత్సహించిన పాడుగుల శివకుమార్ కి , సాయికుమార్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఏడుపాయల దుర్గామాతను దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు



**జహీరాబాద్, నేటిధాత్రి:** రాష్ట్రంలో ప్రసిద్ధి చెందినహా పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాతను ఝరాసంగం మండల కంబాలపల్లి గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాండు మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. వారికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. వనదుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. తెలుగు పండు ముదిరాజ్. తెలుగు శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీకాంత్, దత్తు మహారాజ్,బస్వరాజు, రవి కుమార్ శ్రీశైలం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు.

# వేలాల జాతరలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు




అన్ని రకాల అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.అనిత


**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలం వేలాల గ్రామంలో ప్రసిద్ధిగాంచిన గట్టు మల్లన్న జాతరలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.అనిత సందర్శించారు.సోమవారం కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేలాల జాతరలో నిర్వహిస్తున్న రౌండ్ ది క్లాక్ వైద్య శిబిరం ను సందర్శించి తగు సూచనలు చేశారు.వైద్య శిబిరంలో అన్ని రకాల అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని ముఖ్యంగా వృద్ధులు,చిన్నపిల్లలు, గర్భవతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.జాతరలో దొరికే తినుబండారాల పైన మూతలు కప్పి ఉంచాలని, ప్రజలు,భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దుమ్ము,ధూళి వాలిన ఆహార పదార్థాలను తీసుకోవద్దని మంచినీటిని తీసుకోవాలని వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని ముఖానికి మాస్క్ గాని టవల్ గాని కట్టు కొనడం వల్ల దుమ్ము,దూళి నుంచి వచ్చే వాతావరణ మార్పులతో దగ్గు,జలుబు, జ్వరము వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వైద్య శిబిరంలో అత్యవసర చికిత్సల కోసం అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని,సిపిఆర్ పైన వైద్య సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని,తక్షణ చర్యలు చేపట్టాలని, అత్యవసర సర్వీసుల కోసం 108 అంబులెన్స్ ను అందుబాటులో ఏర్పడే చేయడం జరిగిందన్నారు.జాతరలో కానీ జాతర సమయం ముగిసిన తర్వాత చుట్టుపక్కల గ్రామాలలో వాతావరణ మార్పులతో జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సహకారంతో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని,అత్యవసర కేసులను ఆసుపత్రికి తరలించాలని,భక్తులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం పై శ్రద్ధ చూపాలని తెలిపారు. జాతరకి వచ్చిన భక్తులందరూ వైద్య శిబిరంలోని వైద్య సేవలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావ్య వైద్యాధికారి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ టీం,డిపిఓ ప్రశాంతి,డిపిహెచ్ఎన్,ఆర్ఎన్ పద్మ,మార్తా సుమన్, వసుమతి,జ్యోతి,ఆర్బిఎస్ వైద్యులు,వైద్య సిబ్బంది,ఆశ ఆరోగ్య కార్యకర్తలు 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విజయం కాంగ్రెస్ దే..

- ఓటమితో కుంగిపోయేది లేదు..కలిసికట్టుగా కాంగ్రెస్బలోపేతానికి కృషి చేస్తాం..



- మెదలు పట్టి గెంటేసినా పార్టీ కి ఎంపీ రఘునందన్ మద్దతు..
- పదమూడు మంది కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన నీలం..
- వారి పోరాటానికి, ఐకమత్యానికి అభినందనలు..
- బీసీ బిడ్డను ఎదగనియ్యకుండా పన్నాగాలు.
- బీఆర్ఎస్ ,బీజేపీ అనైతిక రాజకీయాలు..



**పఠాన్చెరువు, నేటిధాత్రి:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీ దేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

సోమవారం ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల చైర్మన్ ఎన్నిక అనంతరం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు.బీసీ బిడ్డ ఎదుగుదలను ఓర్చుకోలేక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు కుమ్మక్కు రాజకీయాలకు తెర లేపారని ఆరోపించారు. పొద్దున లేస్తే టీవీ ఛానల్లో బీఆర్ఎస్ పై హరీష్ రావు పై ఆరోపణలు చేసే దొర రఘునందన్ రావు మళ్ళీ ఆ దొర కాళ్ళ దగ్గర బానిసగా మరిపోయాడని విమర్శించారు.దీన్నిబట్టి ఎంపీ ఎన్నికల్లో హరీష్ రావు, రఘునందన్ రావు, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అనైతిక బంధం నేడు బట్టబయలు అయిందని తెలిపారు.ఎంపీ రఘునందన్ మెడలు పట్టి బయటకు గెంటిన పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఎక్స్ అఫిషియో ఓటు వేయడం ఆయన మనస్సాక్షికే వదిలేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఓటమితో కలత చెంది కుంగిపోయే మనస్తత్వం తనది కాదని మళ్లీ ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ అభివృద్ధి కోసం కష్టపడతామని స్పష్టం చేశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన కౌన్సిలర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సత్కరించారు. చైర్మన్ సీటు చేజారినంత మాత్రాన కార్యకర్తలు ఎవరు నిరుత్సాహ పడవద్దని రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని ప్రభుత్వ సహకారంతో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను సాధించుకుందామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేసిన ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు..

# కోహిర్ మునిసిపల్ చైర్మెన్ & వైస్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపినా

మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణంలోని మాజీ మంత్రివర్యులు డా॥ఏ.చంద్రశేఖర్ గారి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కోహిర్ మునిసిపల్ ఛైర్మెన్ ఎం.అశోక్, వైస్ ఛైర్మన్ అబ్దుల్ జావీద్ వారిని కలవడం జరిగింది.. ఈ సందర్భంగా వారు ఛైర్మెన ఢ వైస్ ఛైర్మెన్ మరియు గెలిచిన కాంగ్రెస్ కౌన్సలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియోద్దీన్, పట్టణ అధ్యక్షులు శంషీర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి,మరియు కోహిర్ మునిసిపల్ కౌన్సలర్ల్స్ జగదీశ్, శ్రీకాంత్, ఆమెదే, శిరీష రాణి, రాజేశ్వరి, ఎం.ఏ.వహీద్ , తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పురపాలక సంఘం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోరం లేకపోవడంతో వాయిదా పడింది. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు సోమవారం మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడుతూ సమయపాలన పాటించకపోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల వాయిదా స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. జహీరాబాద్ పురపాలక సంఘం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోరం లేకపోవడంతో వాయిదా పడింది. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు సోమవారం



మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడుతూ సమయపాలన పాటించకపోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల వాయిదా స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

# 18 నుంచి యాదగిరిగుట్ట జాతర



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** ముస్తాబవుతున్న యాదగిరిగుట్ట ఈనెల18 వ తారీఖు నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావస్తున్నాయి. బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టాలు 25న కళ్యాణోత్సవం, 26న రథోత్సవం, 27 న చక్రతీర్థం మొత్తం 11 రోజులపాటు హంగ రంగ వైభవంగా జరగనున్నాయి.



యాదగిరిగుట్ట పైన, పట్టణంలో ప్రధాన రహదారి నీ విద్యుత్ కాంతిలతో అలంకరిస్తున్నారు. పెద్ద పెద్ద విద్యుత్తు దీపాల కళాఖండాలను ఏర్పాటు చేస్తున్నారు.. బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు సకల వసతులు కల్పిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు రెండు కోట్ల బడ్జెట్ కేటాయించారు అని ఈవో భవాని శంకర్ తెలియజేశారు.

# సెలూన్ షాపుల విద్యుత్ రాయితీ నిధులు కేటాయించడం పట్ల హర్షం..

▶▶ రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం...



**తిరుపతి, నేటిధాత్రి:** ఆంధ్రప్రదేశ్ లోని నాయి బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగులు నింపేలా వారికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ సీఎం నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ లో నిధులు మంజూరు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం కృతజ్ఞతలు తెలియజేశారు. నాయిబ్రాహ్మణులకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా విద్యుత్ రాయితీ అమలుకు రూ. 50 కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. అలాగే బీసీల సంక్షేమానికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చి వారి అభివృద్ధికి, సంక్షేమాని బాటలు వేయడం కూటమి ప్రభుత్వం లోనే సాధ్యమైందన్నారు. ఇందుకు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత కి కూడా నాయిబ్రాహ్మణుల తరపున రుద్రకోటి సదాశివం కృతజ్ఞతలు తెలియజేశారు...

# వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి సన్మానించి ప్లానిశీగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి మున్సిపల్ చైర్మన్ గా మిడిదొడ్డి మాధవి నియామకం కావడంతో సోమవారం నాడు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శాలువాతో సన్మానిం చారు ఈమేరకు చిన్నారెడ్డి మీడిదొడ్డి మాధవి రమేష్ ను అభినందించారు ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి లో వార్డుల ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలాసేవలు అందిస్తూ, ముందుకు కొనసాగాలని మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి ని ఆదేశించారు చైర్మన్ విధులను వనపర్తి పట్టణ అభివృద్ధి చే స్తూ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్ది కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ సన్మాన కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు పెబ్బేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇటుకూరి బుచ్చయ్య శెట్టి టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, వనపర్తి మండల్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు సహదేవుడు, సీనియర్ నాయకులు హరిబాబు రెడ్డి అబ్దుల్లాసోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కు నివాళులర్పించిన వేసిన శ్రీనివాస్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి పురపాలక సంఘం వైస్ చైర్మన్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు కౌన్సిలర్ అంబాల శ్రీనివాస్ భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల మాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# మేడ్చల్ లో బిఆర్ఎస్ 2, కాంగ్రెస్ 1 మునిసిపల్స్ కైవసం

▶▶ అలియాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గా కంటం శిరీష కృష్ణారెడ్డి, వైస్ చైర్ పర్సన్ మాలతి మాధవరెడ్డి

▶▶ మూడుచింతలపల్లి చైర్మన్‌గా జాము రవి, వైస్ చైర్మన్‌గా శశిరేఖ ఎన్నిక

▶▶ ఎల్లంపేట్ చైర్ పర్సన్ శ్రీదేవి , వైస్ చైర్ పర్సన్గ రజిత





**మేడ్చల్, నేటిధాత్రి:** మేడ్చల్ నియోజకవర్గంలో జరిగిన పురపాలక పోరులో 2 బి ఆర్ ఎస్, 1 కాంగ్రెస్ చైర్మన్ స్థానాలను కైవసం చేసుకున్నాయి. మూడు చింతలపల్లి మున్సిపల్ ఎన్నిక ఆదునుంచి బిఆర్ఎస్ సొంతం కాగా అలియాబాద్ ఎల్లంపేట మున్సిపాలిటీలో బిజెపి కౌన్సిలర్లు కీలకపాత్ర వహించారు. సోమవారం నిర్వహించిన చైర్మన్ ఎన్నికల్లో మూడు చింతలపల్లి మున్సిపల్ లోని బిఆర్ఎస్ కౌన్సిలర్లు మూడుచింతలపల్లి చైర్మన్‌గా జాము రవి, వైస్ చైర్మన్‌గా శశిరేఖ లను ఎన్నుకున్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీలో బిజెపి కౌన్సిలర్లు



బిఆర్ఎస్ తో జతకట్టి ఎల్లంపేట్ చైర్ పర్సన్ (బిఆర్ఎస్) శ్రీదేవి , వైస్ చైర్ పర్సన్ (బీజేపీ)రజిత లను ఎన్నుకోగా అలియాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ ఎన్నికకు బీజేపీ కాంగ్రెస్ తో కలిసి కూటమి పాలక వర్గాన్ని అలియాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గా(కాంగ్రెస్) కంటం శిరీష కృష్ణారెడ్డి, వైస్ చైర్ పర్సన్ (బీజేపీ) మాలతి మాధవరెడ్డి లను ఎన్నుకున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లను అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. 2 స్థానాల్లో చైర్మన్ కైవసం చేసికున్న సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి టిఆర్ఎస్ చైర్మన్లు వైస్ చైర్మన్లు కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు.

# యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ ప్రమాణస్వీకారం



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** ముందుగా ఊహించినట్టుగా యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గా వాణి భరత్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు, వైస్ చైర్ పర్సన్ గా బరిగే రమ్య రామచందర్ ఎన్నికయ్యారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ ర్యాలీలో కార్యకర్తలు అభిమానులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు సంబరాలు చేసుకున్నారు యాదగిరిగుట్ట పట్టణంలో జాతర వాతావరణం నెలకొంది.

# ప్రశాంతంగా మేయర్, చైర్మన్ల ఎంపిక ప్రక్రియ



▶▶ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,నేటిధాత్రి:** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలోహాజిల్లాలోని 1 నగరపాలక సంస్థ,4 పురపాలక సంఘాలకు జరిగిన ఎన్నికలలో భాగంగా మేయర్,డిప్యూటీ మేయర్, చైర్మన్,వైస్ చైర్మన్ ల ఎంపిక ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఎంపిక ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు జరిగిన ఎన్నికలలో గెలుపొందిన కార్పొరేటర్లతో మంచిర్యాల పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయు హాల్ లో ఎన్నికల పరిశీలకులు కె.గంగాధర్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మేయర్ గా ధరణి మధుకర్,డిప్యూటీ మేయర్ గా చల్లా రమ్య లను ఎన్నుకున్నారని



తెలిపారు.బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,కమిషనర్ సంపత్ ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించి చైర్ పర్సన్ గా దావ స్వాతి,వైస్ చైర్ పర్సన్ గా రాగంశెట్టి సత్యనారాయణ లను ఎన్నుకున్నారని తెలిపారు.చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం అనంతరం చైర్ పర్సన్ గా పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ గా నాయకపు వినయ్ లను ఎన్నుకున్నారని తెలిపారు.లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్ పర్సన్ గా దొంత అంజలి,వైస్ చైర్ పర్సన్ గా మోతుకూరి రాజేశ్వరి లను ఎన్నుకున్నారని తెలిపారు.క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు ఎన్నికలు జరగగా సోమవారం రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో కోరం లేక ప్రమాణ స్వీకారం,చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను జిల్లాలో అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణపేశ్వరునికి ఘనంగా మహా అన్నపూజ

## స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీడీవో



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్ళ లో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లింగోద్భవ రుద్రాభిషేకం అనంతరం సోమవారం పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ లలితా దేవి, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతుల ఆధ్వర్యంలో మహ అన్న పూజ కార్యక్రమాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి అనంతరం స్వామి వారికి మహ అన్న పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం గణపతి పూజ అనంతరం అర్చకులు గంగాధర్ నాగరాజు, వినయ్,లు మొదట రుద్రాభిషేకం అనంతరం మహ అన్న పూజ కార్యక్రమం నిర్వహించారు. మహా అన్నపూజ సందర్భంగా గణపురం ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# జహీరాబాద్లో చైర్మన్ ఎన్నిక వాయిదా



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీలో కోరం లేక ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ వాయిదా పడింది. ఛైర్మన్ ఎన్నికకు ఎమ్మెల్యే మాణిక్రావుతో కలిసి బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు హాజరైనప్పటికీ.. అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు హాజరు కాలేదు. దీంతో సరిపడా కోరమ్ లేక అధికారులు ఎన్నికను వాయిదా వేశారు. జహీరాబాద్ మున్సిపాలిటీలో 37 వార్డుల్లో బీఆర్ఎస్-15, కాంగ్రెస్-14, బీజేపీ-3, ఎంఐఎం-2, స్వతంత్రులు-3 విజయం సాధించారు. ఛైర్మన్ ఎన్నికకు మ్యాజిక్ ఫిగర్ 20 మంది కావడంతో హంగ్ నెలకొంది. ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ జట్టు కట్టి, ఎక్స్ అఫిషియోగా ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొన్నప్పటికీ 19 మంది మాత్రమే అయ్యారు. అధికార కాంగ్రెస్ పార్టీకి ఇద్దరు ఎంఐఎం, ముగ్గురు స్వతంత్రులు కలుపుకొని 19 మంది సభ్యులు కాగా ఎక్స్ అఫిషియోగా ఎంపీ సురేష్ షట్కార్ ఓటుతో 20 మంది సభ్యులతో ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు సిద్ధమయ్యారు. కానీ.. ఛైర్మన్ పీఠం తమకు కావాలంటూ నలుగురు కౌన్సిలర్లు పోటీ పడుతుండటంతో కాంగ్రెస్ వర్గీయుల్లో ఏకాభిప్రాయం కుదరక ఛైర్మన్ ఎన్నికకు హాజరు కాలేదు. కాంగ్రెస్ పరిస్థితి ఇలా ఉంటే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటామని ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కల్వకుర్తి పట్టణ ప్రజలకు రుణపడి ఉంటాం పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** కల్వకుర్తి మున్సిపాలిటీ మున్సిపల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఐదుగురు కౌన్సిలర్లు విజయం సాధించిన సందర్భంగా ఈరోజు బిజెపి కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా కౌన్సిలర్లు గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి, బోడ నరసింహ, వరికుప్పల శ్రీరాములు, ఎనుగొండ రామకృష్ణ,కేతావత్ రేణుకలు మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించిన కల్వకుర్తి పట్టణ ప్రజలకు రుణపడి ఉంటామని వార్డు అభివృద్ధికి నిరంతరం పాటు పడతామని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉ ంటామని బిజెపి పార్టీ ఉన్నతికి కృషి చేస్తామని బీజేపీ కౌన్సిలర్లు తెలియజేశారు. సన్మానం అనంతరం బిజెపి శ్రేణులతో భారీగా ర్యాలీగా కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయానికి తరలివెళ్లి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు యేన్నం శేఖర్ రెడ్డి,బండల రామచంద్రారెడ్డి, సూర్య కృష్ణ గౌడ్,మోహన్ రెడ్డి,నరెడ్ల శేఖర్ రెడ్డి,గుండోజు గంగాధర్, పాలకూర రవిగౌడ్, సురేందర్ గౌడ్, జూలూరు బాలస్వామి,ధన్నోజు నరేష్ చారి,నాప శివ, నాయకులు కార్యర్తలు పాల్గొన్నారు.

# చనిపోయిన టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే మురళీమోహన్...

**4 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిన ప్రజాప్రతినిధులు, తెలుగు తమ్ముళ్లు...**

**కృతజ్ఞతలు తెలియజేసిన బాధిత కుటుంబం...**



**చిత్తూరు, నేటిధాత్రి:** రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త దినకర్ కుటుంబానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత జయప్రకాశ్ అండగా నిలిచారు. నాలుగు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, బాధిత కుటుంబంలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. గత ఏడాదిలో.. పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళం మండలం, నలగాంపల్లి గ్రామ పంచాయతీ, నలగాంపల్లి గ్రామానికి చెందిన దినకర్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, టిడిపి సీనియర్ నేత జయప్రకాశ్, బంగారు పాళెం టిడిపి మండలాధ్యక్షులు ధరణి ప్రసాద్, దినకరన్ కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ, ఎమ్మెల్యే, తెలుగు తమ్ముళ్లు.. దినకర్ భార్య బిందు, పిల్లలు , కుటుంబ సభ్యులకు నాలుగు లక్షల రూపాయలు నగదును అందించి బాసటగా నిలిచారు. కష్టాలలో ఉన్న బాధితు కుటుంబానికి తోడ్పాటు అందించడంతో.. దినకర్ కుటుంబం సభ్యులు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్, టిడిపి సీనియర్ నేత జయప్రకాశ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజారంజక బడ్జెట్: ఎమ్మెల్యే ఆరణి, పనబాక, సామంచి..



**తిరుపతి, నేటిధాత్రి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజక బడ్జెట్ అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టిడిపి పార్లమెంట్ పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివంలు అన్నారు. బడ్జెట్ పై ఎన్డీఏ కూటమి నేతలు సోమవారం ఉదయం ఓ ప్రైవేట్ హోటల్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. మూడు లక్షలా ముప్పయ్ రెండు వేల రెండు వందల ఐదు కోట్ల బడ్జెట్ లో సంక్షేమానికి పెద్ద పీటవేశారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. బడ్జెట్ లో మూలధన వ్యయం కు పదహారు శాతం కేటాయించి అభివృద్ధికి బాటలు వేశారని ఆయన తెలిపారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధికి, విద్యాశాఖకు, సాగునీటి ప్రాజెక్ట్స్ కు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు రాజధాని అమరావతి నిర్మాణం ఆరువేల కోట్లు, పోలవరం ప్రాజెక్ట్ కు ఆరువేల నూట ఐదు కోట్లు కేటాయించారని ఆయన వివరించారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ సహకారమే కారణమని ఆయన చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి, భవిష్యత్ కు బ్లూప్రింట్ వంటిదని టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీల, మహిళా సంక్షేమానికి బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆమె తెలిపారు. యువనాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు జరిగాయని ఆమె చెప్పారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముప్పయ్ వేల కోట్ల కేటాయించారని ఆమె చెబుతూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సంపద సృష్టి, అభివృద్ధి, సంక్షేమం మూడు సూత్రల మేరకు బడ్జెట్ ను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర సమగ్ర వికాశం కోసం మూడు ప్రాంతాలకు సమదృష్టితో కేటాయింపుల్లో ప్రాధాన్యత బడ్జెట్ లో ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టుతూ ఏపి పునర్ నిర్మాణానికి బడ్జెట్ బాటలు వేస్తుందని ఆయన తెలిపారు. వికసిత్ ఏపి సాధించడం ద్వారా వికసిత్ భారత్ సాధించేందుకు ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. రాష్ట్ర యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్, రాష్ట్ర నాయిబ్రాహ్మణ్ కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం లు మాట్లాడుతూ 2026-2027 బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే బడ్జెట్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు...

# ఉపాధి హామీ పనులను ప్రారంభించిన ఏపీవో రాజకుమార్



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా,ఝరాసంగం మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో సోమవారం ఉదయం గ్రామీణ ఉపాధి హామీ పనులను ఏపీవో రాజకుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి పనులను, అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, గ్రామ ప్రజలు, కూలీలు పాల్గొన్నారు. ఈ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశిస్తున్నారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 144 సెక్షన్ అమలు

**మున్సిపల్ పరోక్ష ఎన్నికల నేపథ్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు**

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**




**భూపాలపల్లి,నేటిధాత్రి:**భూపాలపల్లి మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పరోక్ష ఎన్నికల సందర్భంగా జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, చట్టబద్ధంగా నిర్వహించేందుకు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.జిల్లా పరిధిలో 163 బీఎన్ ఎస్ఎస్ (సెక్షన్ 144) అమల్లో ఉండగా, ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం, అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించడం నిషేధం. డీజేలు, మైకులు, బాణాసంచా వంటి శబ్ద కాలుష్యానికి కారణమయ్యే కార్యక్రమాలు కూడా నిషేధించబడ్డాయి. ఎన్నికల ప్రక్రియకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మున్సిపల్ పరోక్ష ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

# చైర్మెన్ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి


**ఆల్ఫాబెట్స్ ఆధారంగా కౌన్సిల్ సభ్యులకు బల్లాల ఏర్పాటు**

**చైర్మెన్ ఎన్నిక పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో**



**జహీరాబాద్,నేటిధాత్రి:**మున్సిపల్ చైర్మెన్ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్, డీఎస్పీ సైదా నాయక్ లు తెలిపారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవాల్సి ఉంటుందన్నారు. మొదట కౌన్సిల్ సభ్యులందరికీ ప్రమాణం చేయించిన అనంతరం చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు అవసరమైన భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నిక కేంద్రం పరిసరాల్లో అనవసర గుంపులు చేరకుండా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ సక్రమంగా నిర్వహించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల సమయంలో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సమస్యాత్మక పరిస్థితులు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సిఐలు శివలింగం, హనుమంతు, ఎస్సై వినయ్ కుమార్, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన అంగులతో కొల్లూరు పాటశాల మరియు గ్రామ పంచాయతీ కార్యాలయం



**జహీరాబాద్,నేటిధాత్రి:**ప్రైవేట్ పాటశాలకు ధీటుగా ఝరాసంగం మండల కొల్లూరులో ప్రభుత్వ పాటశాలకు నూతన పెయింటింగ్ వేయించడం జరిగింది,ఎన్నో రోజులుగా పాటశాలకు పెయింటింగ్ లేక బోషి పోయిన పాటశాలకు నూతన పాలకవర్గం పగ్గాలు చేపట్టినవేంటనే గ్రామ పంచాయతీ కార్యాలయానికి మరియు పాటశాలకు ప్రభుత్వా కార్యాలయాలకు నూతన వరువడి సృష్టించాలనే మంచి ఉద్యేశంతో పెయింటింగ్ వేయించడం జరిగింది.బడిని దేవాలయం గా బావించే మనము మన పిల్లలకు చక్కని వాతవరణంలో విద్యను అందజేయాలనే మంచి సంకల్పంతో పాటశాలకు పెయింటింగ్ వేసి ప్రైవేట్ పాటశాలకు ధీటుగా ప్రభుత్వా పాతశాలను రూపుదిద్దడం జరిగింధని నూతన పాలకవర్గం అభిప్రాయపడింది,అలాగే గ్రామంలో గల విద్యార్థుల తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేసారు...ఈ కార్యక్రమము గ్రామ పెద్దలు మరియు గ్రామ నూతన పాలకవర్గం అధ్వర్యంలో నిర్వహించారు..నూతన అంగులతో కొల్లూరు పాటశాల మరియు గ్రామ పంచాయతీ కార్యాలయం :

# ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నాను విజయవంతం చేయండి

**సంకా బద్రినారాయణ**

**జిల్లా అధ్యక్షులు( రేవా)**



**మహబూబాబాద్,నేటిధాత్రి:**విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం మహబూబాబాద్ లో రేవాజిల్లా అధ్యక్షులు సంకా. బద్రి నారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించినది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంకా.బద్రి నారాయణ, గౌరవ అధ్యక్షులు సోమ .గోవర్ధన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నాడు ధర్నా చౌక్,ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నా విజయవంతం చేయాలని అన్నారు. ఈ ధర్నాకు రిటైర్డ్ ఉద్యోగులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయుటకు సహకరించాలని కోరినారు.ఇప్పటికీ 66 మంది మరణించడం బాధాకరం అదేవిధంగా సోమవారం మరణించిన వెంకటేశ్వర నాయక్ జూనియర్ లెక్చరర్ కి శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించనైనది అనంతరం మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలు ఇప్పటివరకు చెల్లించకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులతో, మానసిక వేదనతో వైద్య ఖర్చులు అందక మరణించినారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రిటైర్డ్ అయినా వారికి వెంటనే బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినారు, అయినా ఇప్పటివరకు మాకు రావలసిన బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వలేదు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టుగా మేం దాచుకున్న మా డబ్బులను ఇతర కార్యక్రమాలకు వినియోగించడం రిటైర్డ్ ఉద్యోగులను, ఉపాధ్యాయులను వంచించడమే అవుతుంది అనారోగ్య కారణాలతో, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాన్ని సాకడం చాలా కష్టతరంగా ఉంటుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.కానీ ఈ రాతిగుండె ప్రభుత్వం మన సమస్య పట్ల పట్టనట్లు వ్యవహరిస్తుంది,ఇకమీదట ఎవరు కూడా మరణించ కుండ చూడాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము ఈ సమావేశంలో గుదే.చంద్రమౌళి, రావుల నిరంజన్ రెడ్డి, సుంకరి వెంకటేశ్వర్లు, కోల.దర్గయ్య, మైసయ్య, గరికపాటి వెంకటేశ్వర్లు, బైరి.జనార్ధన్, ప్రవీణ్ కుమార్ పి. విజయ్ కుమార్ మొదలవారు పాల్గొన్నారు.

# కథలాపూర్ లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**కథలాపూర్,నేటిధాత్రి:**ఈరోజు మహాశివరాత్రి పురస్కరించుకుని కథలాపూర్ గ్రామంలో శివపార్వతుల కళ్యాణం అనంతరం మహాఅన్నప్రసాదాన్ని నిర్వహించారుఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించి తరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం గ్రామ సర్పంచ్ న్యావనంది శేఖర్ మరియు కథలాపూర్ గ్రామ ఉప సర్పంచ్ చెట్పల్లి ప్రసాద్ మరియు ఇతర పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

# జహీరాబాద్ మున్సిపల్ ప్రమాణ స్వీకారం భారీ బందోబస్తు




**జహీరాబాద్ ,నేటిధాత్రి:**జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభా ప్రాంగణంలో కూర్చొనే సదుపాయాలు, తాగునీరు, విద్యుత్ వంటి వసతులు కల్పించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొననున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసి, కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టారు. టిఆర్ఎస్ బిజెపి కౌన్సిలర్లు హాజరు కాగా కాంగ్రెస్ ఎంఐఎం ఇండిపెండెంట్ హాజరు కాలేనందువల్లకాని కోరం లేనందున - చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికను రేపటికి అనగా 17-02-2026. నాటికి వాయిదా వేయనైనది

# వాయిదా పడిన జహీరాబాద్ పురపాలక చైర్మన్



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ పురపాలక సంఘం చైర్మన్, వైస్ చైర్మన్ ల పదవి కోసం నిర్వహించనున్న ప్రమాణ స్వీకారం వాయిదా పడింది. ఈ నెల 17న తిరిగి చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ప్రమాణ స్వీకారానికి అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గైర్హాజరు అవడంతో తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సమాచారం..?

# ఈ ప్రభుత్వం మొదటి నుండి యూరియా విషయంలో విఫలమే

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి**



**గణపురం,నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మాట్లాడుతూ.. రైతులు వాన కాలంలో యూరియా సకాలంలో దొరుకక ఇబ్బంది పడ్డట్టుగానే యాసంగిలో కూడా పడుతున్నారు దానికి తోడు యూరియాకు ఒక యాప్ ను తీసుకొచ్చి చదువురాని రైతులను చాలా ఇబ్బంది గురి చేస్తున్నది ఈ ప్రభుత్వం ఇంకా కొద్ది రోజులు ఆగితే రైతులు డిగ్రీ పాసైన సర్టిఫికెట్లు తెచ్చుకుంటేనే యూరియా ఇస్తాం అనే నిబంధన తీసుకువచ్చేటట్టుగా అనిపిస్తుంది యూరియా దొరకక రైతులు పంటలు వేయాలంటే భయపడుతున్నారు ఈ ప్రభుత్వం మొదటి నుండి యూరియా విషయంలో ఇబ్బంది పెడుతూనే ఉంది ఈ ప్రభుత్వం మారితేనే రైతులకు యూరియా దొరుకుతుందా ఏ లాంటి షరతులు లేకుండా రైతులకు యూరియా అందించాలి యూరియా అందించడం శాత గాదని చెప్పకుండా కొత్త యాప్ ని పట్టుకొచ్చి రైతులను ఇబ్బంది పెడుతున్న ఈ ప్రభుత్వానికి ఈ అదే రైతులతో అన్ని మండల కేంద్రాలలో ధర్నా రాస్తారోకాలు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆపార్టీ మద్దతుతో గెలుపు కాంగ్రెస్ ఖాతాలో కోహీర్ మున్సిపాలిటీ



**జహీరాబాద్,నేటిధాత్రి:**కోహీర్: సంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఏర్పడిన కోహీర్ మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 8 వార్డులను గెలుచుకున్నప్పటికీ పూర్తిస్థాయి మెజార్టీ దక్కలేదు. ఎంఐఎం పార్టీకి చెందిన 8వ వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ రఫీ మద్దతు పలకడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన 4వ వార్డ్ కౌన్సిలర్ మ్యాథరి అశోక్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. దీంతో నూతనంగా ఏర్పడిన కోహీర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్ళింది.డిప్యూటీ చైర్మన్ గా అదే పార్టీకి చెందిన 7 వార్డ్ కౌన్సిలర్ అబ్దుల్ హన్నాన్ జావిద్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎంపికైన చైర్మన్, డిప్యూటీ చైర్మన్, కౌన్సిలర్లతో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మున్సిపల్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కోహీర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కట్టుబడి పని చేస్తానని తెలిపారు.

# టేకుమట్లలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్.**



**భూపాలపల్లి,నేటిధాత్రి:** టేకుమట్ల మండల కేంద్రం మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల రైతులు, వ్యాపార వాణిజ్య వర్గాలు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి అగ్ని మాపక కేంద్రం ఈ మూడు మండలాలకు చేరుకోవడం ఆలస్యం అవుతుందని, తద్వారా ధన, ప్రాణ నష్టం సంభవిస్తుందనిఅన్నారు. నిన్నటి రోజున రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన రైతు గడ్డి కట్టలకు నిప్పు అంటుకోగా భూపాలపల్లి నుండి అగ్ని మాపక కేంద్రం గ్రామానికి చేరుకునే సరికే అవి అగ్నికి ఆహుతి అయ్యాయాని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి టేకుమట్ల మండలంలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేస్తే టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు సౌకర్యం వంతంగా ఉంటుందని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అంబాల అశ్వథామ తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ఖాతాలో చైర్మన్,వైస్ చైర్మన్ పీఠాలు




**బెల్లంపల్లి,నేటిధాత్రి:**బెల్లంపల్లి లో చైర్మన్,వైస్ చైర్మన్ పీఠము దక్కించుకున్న కాంగ్రెసు పార్టీ.బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. మున్సిపాలిటీ 34 వర్డ్స్ ఉండగా 7వ వార్డు కౌన్సిలర్ దావ స్వాతి చైర్ పర్సన్ గా పీఠం దక్కించుకున్నారు.అలాగే 17వ వార్డు కౌన్సిలర్ రాగంశెట్టి సత్యనారాయణ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేపట్టారు.బెల్లంపల్లి లో 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుపొందగా ఇండిపెండెంట్ 4 బిజెపి 1 కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించగా ఫోరం 19 స్థానాలతో చైర్మన్ పదవి, వైస్ చైర్మన్ పదవులతో గెలుపొందింది. ఓట్ల లెక్కింపు రోజే గెలుపొందిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ క్యాంపు తరలించింది. క్యాంపును మహారాష్ట్రకు తరలించగా మూడు రోజులు అనంతరం ఈరోజు బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు కౌన్సిలర్లు చేరుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ 14 సీట్లు తో క్యాంపుకు వెళ్లిన ఇండిపెండెంట్ కౌన్సిలర్లను బుజ్జగింపుల్లో విఫలమై ప్రస్తుతం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయానికి చేరుకోలేకపోయారు. మొత్తం మీద బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి దక్కించుకుంది. చైర్మన్గా దావా స్వాతి వైస్ చైర్మన్గా రగం శెట్టి సత్యనారాయణ ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ ప్రమాణస్వీకారాలను సబ్ కలెక్టర్ మనోజ్ , ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

# ఖేలో ఇండియా కు గుండాల క్రీడాకారులు ఎంపిక



**గుండాల,నేటిధాత్రి :**ఈనెల 23న రాజస్థాన్ లో జరగనున్న ఖేలో ఇండియా ట్రైబల్ మీట్ ఫుట్ బాల్ క్రీడలకు గుండాల మండలంకు చెందిన నలుగురు యువకులు ఎంపికయ్యారు. ఈనెల 7,8 తేదీలలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ఫుట్ బాల్ క్రీడలో కొమ్ముగూడెం గ్రామానికి చెందిన వాగబోయిన వంశీ, సాయినపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు తాటి మోహన్, పోలేబోయిన హర్షిత్, చింతలపాడు గ్రామానికి చెందిన ఊకె శ్రావణ్ కుమార్ లు ప్రతిభ కనపర్చి తెలంగాణ రాష్ట్రం తరఫున ఆడనున్నారు. ఈ నెల 23 నుండి 27 తేదీ వరకు ఐదు రోజులపాటు జరగనున్న క్రీడలలో తెలంగాణ జట్టు తరఫున ఆడనున్నారు. తెలంగాణ, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్ ఈ నాలుగు జట్ల మధ్య జరగనున్న ఫుట్ బాల్ పోటీల్లో గెలుపొంది తెలంగాణ కే కాకుండా మారుమూల మన గుండాల మండలం పేరు ప్రఖ్యాతలు నిలబెడతామని ఈ నలుగురు క్రీడాకారులు ఆశా భావం వ్యక్తం చేశారు.

# కేతకికి శివరాత్రి వైభవం


# భక్తులతో కిక్కిరిసిన దేవస్థానం


**కేతకీలో శివరాత్రి వైభవం....భక్తి పారవశ్యంలో దక్షిణ కాశీ..**

**ధర్మ దర్శనానికి 4గంటల నిరీక్షణ భక్తులతో కిక్కిరిసిన దేవస్థానం**



**జహీరాబాద్,నేటిధాత్రి:** ఝరాసంగం: జిల్లాలోని శైవక్షేత్రాలు మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తులు నదిలో స్నానాలు ఆచరించి నీలకంఠుడు పరమేశ్వరుడిని ప్రత్యేక పూజలు, అర్చనలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. అష్టతీర్థాల నిలయంగా, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన





ఝరాసంగం కేతకీ సంగమేశ్వర దేవాలయంలో నవాహ్నిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి భారీగా పోటెత్తారు. స్వామి వారి ధర్మ దర్శనానికి 4 గంటల సమయం పడుతుండగా, ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పడుతోంది. శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామివారికి సుప్రభాత సేవ, మేల్కొలుపు సేవ, మహారుద్రాభిషేకం, మహామంగళహారతి నిర్వహించిన అనంతరం ఉదయం 1:20 గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా తరలి వస్తున్నారు. జహీరాబాద్, బీదర్ (కర్ణాటక), నారాయణఖేడ్, రాయికోడ్, ఝరాసంగం పరిసరాల గ్రామాల ప్రజలు పాదయాత్రగా దేవస్థానానికి తరలివస్తున్నారు. ముందుగా భక్తులు స్వామివారి పుష్కరిణి అమృత గుండంలో స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి క్యూ లైన్లలో బారులు తీరారు. కేతకీ ఆలయ పరిసరాలు "ఓం నమః శివాయ" హర హర మహాదేవ అనే పంచాక్షరి మంత్రంతో మార్మోగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, డీఎస్పీ సైదా ఆధ్వర్యంలో 100 మంది పోలీసులు, దేవస్థానం చైర్మన్ చంద్రశేఖర్, ఈవో శివ రుద్రప్ప, సర్పంచ్ వినోద బాలరాజ్, దేవాదాయ ధర్మాదాయ, రెవెన్యూ శాఖల అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు

# సాంస్కృతిక కార్యక్రమాలు

## శివరాత్రి సందర్భంగా శివాలయంలో



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆహ్లాదపరిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సిరి – సాయిల కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిల్వగా,ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హైదరాబాద్ నుండి మాతృభూమి మీద మమకారంతో విచ్చేసిన చిన్నారులు వోరేం సిరి సాన్విత మరియు సాయి సుధీక్ష లు తమ అద్భుతమైన నృత్యాభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో, లయబద్ధమైన అడుగులతో, భావప్రకటనతో శివతాండవాన్ని ఆవిష్కరించి సభికుల ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమాన్ని వీక్షించిన భక్తులు మరియు గ్రామ పెద్దలు చిన్నారులను అభినందించారు. ప్రతిభావంతులైన చిన్నారులు గద్వాల జిల్లా కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వీణవంకకు చెందిన వోరేం విజయ్ కుమార్ కుమార్తెలు కావడం భక్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారుచిన్నతనంలోనే కళా బాల, శివ నంది, నటరాజ్ పురస్కారాలు అందుకుని ప్రతిభ చాటారు. నాట్య ముప్వ, నంది, తెలంగాణ బెస్ట్ డాన్సర్ అవార్డులతో పాటు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తమ పేరు నమోదు చేయించుకోవడం గర్వకారణం శివరాత్రి పర్వదినాన శివాలయంలో జరిగిన ఈ నృత్య సమర్పణ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. గత 3 సంవత్సరాలుగా ఇలా సొంతం ఊరిలో ప్రదర్శన ఇవ్వటం వలన అందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల భవిష్యత్తు లో ఉన్నత శికరాలకి చేరుకోవాలని, ఖ్యాతి గడిశీ చాలని గ్రామ పెద్దలు, ప్రజలు ఆశీర్వదించారు.

# వనపర్తి మున్సిపల్ చైర్మన్ గా మీడిదొడ్డి మాధవి రమేష్

**వైస్ చైర్మన్ గా మధుసూదన్ గౌడ్**



**వనపర్తి ,నేటిధాత్రి:** వనపర్తి మున్సిపాలిటీ నుండి కొత్తగా ఎన్నికైన 33 మంది కౌన్సిలర్ల చే ప్రత్యేక అధికారి ఆర్ డి ఓ ప్రమాణ స్వీకారం ఆర్డీఓ సుబ్రమణ్యం చేయిశీచారు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్నికైన 33 మంది సభ్యులను జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు వనపర్తి మున్సిపాలిటీలో పరోక్ష విధానం ద్వారా చైర్ పర్సన్,వైస్ ఛైర్ పర్సన్ ఎన్నిక కొరకు సోమవారం మున్సిపల్ కార్యాలయ ములో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు33 మంది సభ్యులున్న వనపర్తి మున్సిపాలిటీ లో ?చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు చట్ట ప్రకారం 17 మంది సభ్యుల కోరం అవసరం ఉండగా సమావేశానికి 22 మంది20 మంది కాంగ్రెస్ ఇద్దరు స్వతంత్రులుసభ్యులు హాజరయ్యారు కోరం సభ్యుల ప్రతిపాదన మేరకు అధికారులు చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించా రు మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ అభ్యర్థి మీడిదొడ్డి మాధవి పేరును వనపర్తి మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి పరుశురాం ప్రతిపాదించగా 4వ వార్డు కౌన్సిలర్ గంధం శరవంద బలపరిచారు మరో అభ్యర్థి పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో మీడిదొడ్డి మాధవి ని చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి ఆర్ డి ఓ సుబ్రహ్మణ్యం ప్రకటించారు అనంతరం వైస్ చైర్ పర్సన్ గా గురకొండ మధుసూదన్ గౌడ్ పేరును 5వ వార్డు కౌన్సిలర్ బావన్ వల్లి వెంకటేశ్వర్లు ప్రతిపాదించగా, 31వ వార్డు కౌన్సిలర్ బి. విజయలక్ష్మి బలపరిచారు. మరో పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో వైస్ చైర్ వర్సన్ గా గురుకొండ మధుసూదన్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి ప్రకటించారు. అనంతరం ప్రత్యేక అధికారి చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు డి పి ఆర్ ఓ వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి,ఎన్నికల అధికారులు,మున్సిపల్ అధికారులు ఎన్నికైన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి మండలంలో గండ్ర పరామర్శ







**మొగుళ్లపల్లి,నేటిధాత్రి:** భూపాలపల్లి నియోజకవర్గం లోని మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామ వాస్తవ్యులు, సీనియర్ నాయకులు ఏనుమాముల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకట్ రావు గారి మామగారు దుగ్యాల చోక్కారావు మరియు వారి బాబాయ్ పిన్నింటి రాజేశ్వర్ రావు మరణించగా మృతుల చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను కలిసిన భూపాలపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి పరామర్శించిన తదనంతరం పాత ఇస్సిపేట వాస్తవ్యులు జన్నే సదయ్య గారు అనారోగ్యం తో బాధపడుతున్న వారిని పరామర్శించి,వారికి మనోధైర్యం చెప్పారు. వారి వెంట సర్పంచ్ జోరుక సదయ్య చిట్యాల మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొడాలి రమేష్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వర అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

**మాజీ స్పీకర్,శాసనసభ పక్షనేత ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి**





**గణపురం,నేటిధాత్రి:** గణపురం మండలం లక్ష్మారెడ్డి వల్లిలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామలింగేశ్వర అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మాజీ స్పీకర్,శాసనసభ పక్షనేత ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి. శివరాత్రి జాగరణ లో భాగంగా ఆయన అర్ధరాత్రి లింగోద్భావ కాలంలో ఆలయంలో పూజలు జరిపారు. అనంతరం ఆయన గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ సంభాషించారు. పలువురు గ్రామస్తులు గ్రామంలోని వల సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అధికారంలో ఉన్నప్పుడు ఈ చిన్న గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేశానని,గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేశానని అన్నారు. ఇకపై కూడా ప్రజల సుఖ సంతోషాలు అభివృద్ధి కోసమే తన కృషి ఉంటుందని తెలిపారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీ కోరం లేక ఎన్నిక వాయిదా




**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ లో చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం కోరం లేక వాయిదా పడింది. నిర్దేశించిన సమయానికి మునిసిపాలిటీ కార్యాలయానికి 22 మంది కౌన్సిలర్లు ఎవరూ రాకపోవడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కోరం వాయిదా వేస్తున్నట్లు మందమర్రి ఎమ్మార్వో, ఎన్నికల అధికారి సతీష్ కుమార్ తెలిపారు. నేడు మళ్లీ 11 గంటల ప్రాంతంలో కౌన్సిలర్ల ప్రమాణస్వీకారాలు ఉంటాయని, కౌన్సిలర్ లు అందరూ సకాలంలో విచ్చేసి ఎన్నికలకు హాజరు కావాల్సిందిగా ఎమ్మార్వో కోరారు. దీంతో మున్సిపాలిటీ కార్యాలయం ముందు బిఆర్ఎస్, సిపిఐ, కాంగ్రెస్ శ్రేణుల పోటా



పోటీగా నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బిఆర్ఎస్,సిపిఐ కలిపి 14 కౌన్సిలర్ సీట్లు గెలుపొందగా కౌన్సిలర్లను ప్రమాణస్వీకారానికి తీసుకొస్తున్న సందర్భంలో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కౌన్సిలర్లతో పాటు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ రావడాన్ని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు రఘునాథరెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య లను పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయం ముందు కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితులు అదుపుతప్పుతున్నాయని గమనించిన పోలీస్ యంత్రాంగం, ఎన్నికల అధికారులు మున్సిపాలిటీ కౌన్సిలర్ల ప్రమాణస్వీకారాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడంతో మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంతంలో అల్లరి సద్దుమణిగింది. నేడు ఎన్నిక జరిగే సమయంలో మళ్లీ పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎన్నికల సంఘానికి, జిల్లా కలెక్టర్ కు సమాచారం అందిస్తామని ఎమ్మార్వో, ఎన్నికల అధికారి సతీష్ కుమార్ తెలిపారు.

# విప్ జారీకి వెళుతుండగా పోలీసులు అడ్డుకున్నారు

**మంచిర్యాల డిసిసి అధ్యక్షులు రఘునాథరెడ్డి**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు విప్ జారీ చేసేందుకు మున్సిపాలిటీ కార్యాలయం లోకి వెళుతుండగా అకారణంగా పోలీసులు



అడ్డుకున్నారని మంచిర్యాల డిసిసి అధ్యక్షులు పి రఘునాథరెడ్డి ఆరోపించారు. పోలీసుల సూచనల మేరకు మున్సిపాలిటీ కార్యాలయం నుండి బయటకు వచ్చి టెంట్ వద్ద కూర్చున్నానని ఆయన వివరించారు. గొడవలకు ఆస్కారం లేకుండా పోలీసులకు పూర్తిగా సహకరిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రశాంత వాతావరణంలో చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారాలు జరిగేలా కృషి చేస్తామని తెలిపారు.

# కేసముద్రం మున్సిపల్ పాలకమండలి ప్రమాణ స్వీకారం

**మున్సిపల్ చైర్ పర్సన్ భానోత్ సునీత వెంకన్న**

**వైస్ చైర్ పర్సన్ అల్లం రామా నాగేశ్వరరావు**



**కసముద్రం,నేటిధాత్రి:** నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు హంగు ఏర్పడడంతో ఇరు పార్టీలకు సమాన కౌన్సిలర్ అభ్యర్థులు గెలుపొందడంతో కేసముద్ర మున్సిపాలిటీ హంగ్ గా ఏర్పడి ప్రజల్లో కాస్త ఉత్కంఠ గా ఉన్నాగాని 16వ తారీకు ప్రమాణ స్వీకారానికి ముందు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ యొక్క ఎక్స్ అఫీషియో ఓటరుగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఓటరుగా నమోదు చేసుకొని తన మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు ద్వారా తెలపడంతో అధికార పార్టీ కాంగ్రెస్ కు 9 స్థానాలు పెరగడంతో పెరగడంతో చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీకే దక్కాయి. తొలిసారి కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ గా భానోత్ సునీత వెంకన్న ఎన్నిక కాగా వైస్ చైర్ పర్సన్ గా అల్లం రమా నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఇరువురికి వార్డు కౌన్సిలర్ సభ్యులు మద్దతు తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిపక్ష పార్టీ అయినా బి ఆర్ ఎస్ కు ఎక్స్ అఫీషియో ఓటు కలిగిన ఆ పార్టీ నాయకులు ఎవరూ లేకపోవడంతో బీఆర్ఎస్ కు 8 స్థానాల అభ్యర్థులే ఉండడంతో వారికి ఏ పదవి దక్కకుండా పోయింది, అధికార పార్టీ కాంగ్రెస్కు ఎంపీ బలరాం నాయక్ తన ఓటు ద్వారా మద్దతు తెలవడంతో కేసముద్రం మున్సిపాలిటీ లో తొలిసారి కాంగ్రెస్ జెండా ఎగరవేసి మొట్టమొదటి మునిసిపాలిటీ పాలకమండలి అధికార పార్టీ కాంగ్రెస్ కె దక్కడంతో అభివృద్ధి కోరుకుంటున్న ప్రజలు నూతన పాలక మండల కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు





# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....





మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**



# జోరు వర్షంలో..మొక్కజొన్నతో ఇలా ట్రై చేయండి!



**నేటిధాత్రి,డెస్క్:**

చిటపట వర్షంతో వాతావరణం కాస్త ఆహ్లాదకరంగా హాయిగా ఉంటుంది. ఈ చలిలో చక్కగా వేడి వేడి పకోడీలు లేదా అప్పుడే కాల్చిన మొక్కజొన్న కంకిలు తింటుంటే సామిరంగా..ప్రాణం భలే హాయిగా ఉంటుంది. ప్రస్తుతం ఉరుకులు పరుగులు జీవితం కారణంగా అలాంటి ఆనందాలే మరిచిపోతున్నాం. దీనికి తోడు అందరూ ఉద్యోగాలు, చదువులు పేరుతో పట్టణాల బాటపట్టడంతో..అవన్నీ మర్చిపోవాల్సి వస్తుంది.

ఐతే పట్టణాల్లో వాటి ప్లేస్లో మార్కెట్లో ఎక్కువగా స్వీట్కార్న్ను వచ్చాయి. కనీసం వీటితో ఈ జోరు వానలో నాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవచ్చు హాయిగా. ఈ స్వీట్ నాటు మొక్కజొన్నలు స్థానంలో వచ్చిన ఈ స్వీట్ కార్న్తో అలనాటి ఆ సంతోషాన్ని ఆస్వాదిద్దామా! ఇక ఆలస్యం ఎందుకు వాటితో చేసే స్నాక్ ఐటెం ఏంటో చూసేద్దాం

స్వీట్ కార్న్ వడలు తయారీ విధానం

కావాల్సిన పదార్థాలు

స్వీట్ కార్న్ పెద్దది-ఒకటి

జీలకర్ర- 1 టేబుల్ స్పూన్

ఎండు మిర్చి పొడి-1 టేబుల్ స్పూన్

సెనగపిండి- 3 టేబుల్ స్పూన్

బొంబాయి రవ్వ-1 టేబుల్ స్పూన్

బియ్యపిండి-1 టేబుల్ స్పూన్

సన్నగా తరిగిన కొత్తిమీర, వెల్లుల్లి, పచ్చిమిర్చి, క్యాప్సికమ్ (సరిపడా) తయారీ విధానం: స్వీట్కార్న్ఉడికించుకుని వలిచి మెత్తగా రుబ్బుకోవాలి. ఆ తర్వాత పైన చెప్పినవి ఓ మిక్సింగ్ బౌల్లోకి తీసుకుని, రుబ్బిన స్వీట్కార్న్ మిశ్రమంలో కలుపుకోవాలి.,రుచికి సరిపడా ఉప్పు వేసి వడలు మాదిరిగా చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని డీప్ ఫ్రై చేసుకోవాలి లేదా నాన్స్టిక్ పాన్లో కొద్ది మోతాదు. ఆయిల్ వేసుకుని డీప్ ఫై చేసుకోవాలి. ఆ తర్వత వాటిని టమాటా, పుదీనా చెట్నీ గానీ, టమాటా కెచప్తో గాని తింటుంటే ఆ రుచే వేరబ్బా!

## స్వీట్కార్న్.. మొక్కజొన్న.. రెండింటిలో ఏవి మంచివంటే..

దేశీబుట్ట అంటే మనకు వర్షాకాలంలో లభించే మొక్కజొన్న కంకులు అని అర్థం. అసలు చాలా మందిలో ఈ కంకులు తింటే మంచిదేనా అనే అనుమానం కలగడం సహజం. వీటితో పాటు స్వీట్కార్న్ కూడా ఎక్కువగా లభిస్తాయి.. ఈ రెండింటిలో ఏవి ఆరోగ్యానికి మంచివంటే..

**హైలైట్:**

మొక్కజొన్నలో చాలా రకాలు స్వీట్ కార్న్, మొక్కజొన్నలో ఏది ఆరోగ్యమంటే..

మొక్కజొన్న కంకుల బిజినెస్ కూడా విస్తరిస్తుంది. చాలా చోట్ల రహదారుల పక్కన మొక్క జొన్న కంకులను అమ్ముతూ ఉంటారు. ఈ మొక్క జొన్న కంకులలో కూడా రెండు రకాలు ఉంటాయి. అవి 1) స్వీట్ కార్న్ 2) దేశీబుట్టా. స్వీట్ కార్న్ అనేది ఏడాది పొడవునా, సీజన్ లతో సంబంధం లేకుండా మనకు లభిస్తూ ఉంటుంది. కానీ దేశీబుట్టా మాత్రం మనకు కేవలం వర్షాకాలం సీజన్ లో మాత్రమే లభిస్తుంది. కావున అనేక మంది వర్షాకాలం సీజన్ లో దేశీబుట్టా మొక్క జొన్న కంకులను తినేందుకు ఆసక్తిని చూపిస్తారు. ఈ మొక్క జొన్న కంకులకు ధర కూడా అంతలా ఉండకపోవడంతో అనేక మంది ఈ వర్షకాలం సీజన్ లో వీటిని ఖరీదు చేసి రకరకాల ఆహార పదార్థాలు, పాయసాలు చేసుకుంటూ ఉంటారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు మొక్క జొన్న కంకులు తినేందుకు ఎదురుచూస్తూ ఉంటారు. ఈ మొక్క జొన్న కంకులతో మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పెద్దగా ఎవరూ పట్టించుకోరు. కేవలం ఈ మొక్క జొన్న కంకులను ఒక్క రోజు మాత్రమే తింటారు కనుక ఎటువంటి ఆందోళనలు, భయాలు పెట్టుకోకుండా తృప్తిగా వాటిని ఆరగిస్తారు. ఈ రెండు రకాల మొక్క జొన్న కంకులతో అనేక రకాల వెరైటీలను చేసుకోవచ్చు. కంకులతో పిండిలా చేసుకుని గారెలు లేదా వాటిని రుబ్బుకుని పాయసంలా చేసుకుని ఆరగిస్తారు. అంతే కాకుండా వేరే రకాల ఆహార పదార్థాలను కూడా చేసుకుంటారు.

కానీ కొంత మందిలో ఒక రకమైన సందేహం కలుగుతుంది. అసలు స్వీట్ కార్న్ మరియు దేశీబుట్టా జాతులలో ఏది ఆరోగ్యానికి మంచిది? అని. ఈ ప్రశ్నకు న్యూట్రీషియనిస్టులు ఏం చెప్పారో ఇప్పుడు చూద్దాం.

మనకు ఏడాది పొడవున లభించే స్వీట్ కార్న్ కానీ కేవలం వర్షాకాలంలో మాత్రమే లభించే దేశీబుట్టాను కానీ తీసుకున్నపుడు దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. దేని ఆకర్షణ విధానాలు దానికే ఉంటాయి. కావున ఈ రెండు వెరైటీలలో ఏది ఉత్తమం అని చాలా మంది ఆలోచిస్తారు. ఒక వ్యక్తి రెండు రకాల వెరైటీలను తీసుకున్నపుడు ఏ వెరైటీ ఉత్తమంగా పని చేస్తుందనే విషయం గురించి ప్రముఖ సెలబ్రెటీ న్యూట్రీషియనిస్ట్ ఒకరు ఈ విధంగా చెప్పుకొచ్చారు. ఆయన సోషల్ మీడియా వేదిక ఇన్స్టాగ్రామ్లో ఒక సుదీర్ఘ పోస్టును పంచుకున్నారు. ఆయన చెప్పిన దాని ప్రకారం..

స్వీట్ కార్న్ ను హైబ్రిడ్ విత్తనాల నుంచి పండిస్తారు. ఈ జాతి మొక్క జొన్న కంకులు పెరిగేందుకు చాలా రకాల పోషకాలు అవసరం ఉంటాయి. ఇది చాలా తీపిగా ఉండడం వలన దీనిలో ఉండే పోషకాల సాంద్రత కూడా తక్కువగా ఉంటుంది. ఇది పండేందుకు మనం చాలా రకాల పురుగు మందులను వాడాల్సి వస్తుంది. ఇది పెద్ద మొత్తంలో పండించడం వలన దానిలో ఉండే పోషక విలువలు దెబ్బతింటాయి. ఇలా పురుగు మందులను అధికంగా వాడడం వలన పర్యావరణం దెబ్బ తింటుంది. మరియు వీటిల్లో ఉండే పోషక విలువలు హరించుకుపోతాయి. మరియు ఇందులో అధిక మొత్తంలో షుగర్ కంటెంట్, తక్కువ మొత్తంలో ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఈ విషయాన్ని అంతగా ఎవరూ పట్టించుకోరని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు.

మన దేశీయ మొక్క జొన్న రకం దేశీ బుట్టా విషయానికి వస్తే మాత్రం ఈ మొక్క జొన్న రకంలో దాదాపు 3000పై చిలుకు వెరైటీలు ఉన్నాయి. అంతే కాకుండా ఈ జాతి మొక్క జొన్న పంటను పెంచడం చాలా సులువు. ఇది కేవలం నీరు, ఎరువు లతో సులభంగా పెరుగుతుందని న్యూట్రీషియనిస్ట్ వివరించారు. ఈ మొక్క జొన్న జాతిని ఇతర పంటలలో అంతర పంటగా కూడా వేస్తారు. ఇలా అంతర పంటగా వేయడం వలన ఇవి ఎటువంటి తెగుళ్లు సోకకుండా ఉండేందుకు సహాయపడతాయి. కావున వీటికి పురుగుమందులు ఎక్కువగా పిచికారీ చేయాల్సిన అవసరం ఉండదు. ఈ మొక్క జొన్న పొత్తులు స్వీట్ కార్న్లా కాకుండా పరిపక్వత చెంది ఉంటాయి. ఇందులో ఉండే పోషకాల వలన శరీరంలోని బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుంది. స్వీట్ కార్న్ లో అధికంగా ఉండే షుగర్ స్థాయిలు ఈ జాతి మొక్క జొన్న కంకులలోకి వచ్చేసరికి కాంప్లెక్స్ స్టార్చ్గా మార్చబడతాయి.



దేశీ బుట్టాలో ఉన్న అధిక ఫైబర్ కంటెంట్ వలన మన రక్తంలో ఉన్న గ్లూకోజ్ లెవల్స్ కూడా ఇంప్రూవ్ అవుతాయి. దీనివలన మన జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుందని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు. స్వీట్ కార్న్ అనేది ఏడాది మొత్తం పాటు లభిస్తుంది. కానీ దేశీ బుట్టా అనేది కేవలం రెయినీ సీజన్ లో మాత్రమే లభిస్తుంది కావున ఈ రెయినీ సీజన్ లో దేశీ బుట్టా మొక్క జొన్న కంకులను తినేందుకు మొగ్గు చూపమని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు. స్వీట్ కార్న్ తో పోల్చుకుంటే, దేశీ బుట్టా జాతి కంకులతో శరీరానికి మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు కలుగుతుంది. అందువలన ఈ రెయినీ సీజన్ లో స్వీట్ కార్న్ కన్నా దేశీ బుట్టా కంకులను తీసుకోవడమే ఉత్తమంఅని న్యూట్రీషియనిస్టులు తెలిపారు.



స్వీట్ కార్న్ అనేది కేవలం రుచికరమైన స్నాక్ మాత్రమే కాదు, ఆరోగ్యానికి మేలు చేసే పోషక ఆహారంగా గుర్తింపు పొందింది. ఇందులో న్యూట్రిషన్ పరంగా ఎన్నో విలువైన అంశాలు ఉన్నాయి, ఇవి మన శరీరాన్ని శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడతాయి. శరీరానికి అవసరమైన పోషకాలు స్వీట్ కార్న్లో మెగ్నీషియం, ఐరన్, కాపర్, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో హార్మోన్ల సమతుల్యత, రక్త సంచారం, కండరాల పనితీరు వంటి అనేక ప్రాథమిక కార్యకలాపాలను సజావుగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. జీర్ణక్రియకు సహాయపడుతుంది స్వీట్ కార్న్లో ఫైబర్ అధికంగా ఉండటం వలన జీర్ణక్రియ మెరుగవుతుంది. మలబద్ధకం, గ్యాస్, ఆమ్లపిత్తం వంటి సమస్యలను ఇది తగ్గించడంలో సహాయపడుతుంది. పేగుల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది. ఎముకలు, గుండె, కిడ్నీలకు మేలు ఇందులో ఉన్న ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. గుండె ఆరోగ్యంగా పనిచేయడానికి అవసరమైన పోషకాల్ని అందిస్తాయి. కిడ్నీల పనితీరుపైనా మంచి ప్రభావం చూపుతాయి. బరువు పెరగాలనుకునేవారికి ఉత్తమం ఒక కప్పు స్వీట్ కార్న్లో సుమారు 342 క్యాలరీలు ఉంటాయి. అధిక శక్తి అవసరమవుతున్నవారు లేదా బరువు పెరగాలనుకునే వారు తమ డైట్లో దీనిని చేర్చుకోవచ్చు. క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది స్వీట్ కార్న్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించి, కోలన్ క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. షుగర్ ఉన్నవారికి ఉపయోగపడుతుంది స్వీట్ కార్న్లో ఉండే ఫైటోకెమికల్స్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. పేషెంట్లు తగిన పరిమితిలో తీసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. రోజువారీ ఆహారంలో స్వీట్ కార్న్ను చేర్చుకుంటే రుచి మాత్రమే కాదు, ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కూడా పొందవచ్చు. శక్తివంతమైన శరీరం, బలమైన ఇమ్యూనిటీ కోసం ఈ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తప్పనిసరిగా డైట్లో చేర్చండి.

# వెల్లుల్లి రెబ్బలను ఇలా తయారు చేసి తాగండి



వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

# సపోటా పండ్లలో అనేక పోషకాలు



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

# మన వంటల్లో చింతకాయలను ఉపయోగిస్తే ఎక్కువ మేలు

చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహోర, స్వీట్లు, పులుసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహోర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**అధికంగా విటమిన్ సి..**

చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా

ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల

ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది.

**మలబద్ధకానికి చెక్..**

చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్ధకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్ధకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**వాపులు, నొప్పులకు..**

చింతకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింతకాయల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్ను తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు షుగర్ను నియంత్రిస్తాయి. అందువల్ల డయాబెటిస్

ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చింతకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్ను సంరక్షిస్తాయి. ఈ కాయల్లో ప్రొ సయనైడిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి లివర్లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్ను క్లీన్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చింతకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాయలను తింటే గ్యాస్ సమస్య రావచ్చు. అలాంటి వారు చింతకాయలకు దూరంగా ఉండాలి.

# దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ తాగితే ఎన్నో లాభాలు..

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. చూసేందుకు ఈ పండ్లు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దానిమ్మ ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ ఆకుల్లో ఎన్నో ఔషధ విలువలు ఉంటాయి. దానిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే ఎంతో లాభం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ నీళ్లను తాగడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు. దానిమ్మ ఆకుల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందించడంతోపాటు రోగాల నుంచి బయట పడేలా చేస్తాయి. దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తాగినా అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు.



**నిద్రలేమి సమస్యకు..**

దానిమ్మ ఆకుల నీళ్లను తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల్లో ఉండే సమ్మేళనాలు పొట్టలో ఉండే అసౌకర్యాన్ని తొలగిస్తాయి. కడుపు నొప్పి నుంచి బయట పడేలా చేస్తాయి. ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే విరేచనాలు తగ్గుతాయి. అజీర్తి, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. దానిమ్మ ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ ఆకులు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలు తగ్గిపోతాయి.

**చర్మ సంరక్షణకు..**

దానిమ్మ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ఆకులతో పేస్ట్ను తయారు చేసి రాస్తుంటే చర్మంపై కలిగే అసౌకర్యం, దురద, గజ్జి, తామర, మొటిమలు వంటి చర్మ సమస్యలు తగ్గుతాయి. చర్మం వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. చర్మంపై ఉండే ఎరుపుదనం పోతుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో కణాలు పునరుత్తేజం చెందుతాయి. ముఖ్యంగా చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**షుగర్ నియంత్రణకు..**

ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ప్రీ డయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు మేలు చేస్తాయి. రోజూ ఈ నీళ్లను తాగుతుంటే షుగర్ను అదుపులో ఉంచుకోవచ్చు. దానిమ్మ ఆకులతో నీళ్లను తయారు చేసిన తరువాత గోరు వెచ్చగా ఉన్నప్పుడు సేవించాలి. అవసరం అనుకుంటే రుచి కోసం తేనె, నిమ్మరసం కలుపుకోవచ్చు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ఈ నీళ్లను తాగకూడదు. చిన్నారులకు ఈ నీళ్లను తాగించకూడదు. అలర్జీలు ఉన్నవారు కూడా ఈ నీళ్లను తాగడం మంచిదికాదు. దానిమ్మ ఆకులు చాలా శుభ్రంగా ఉండేవి తీసుకుని నీళ్లను తయారు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఈ నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

# బాదం టీ తో అనేక లాభాలు

రోజూ ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి మళ్లీ నిద్రించే వరకు చాలా మంది టీ, కాఫీలను సేవిస్తుంటారు. టీ, కాఫీలను తాగడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. శరీరం ఉత్తేజంగా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. తల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే టీ, కాఫీలను అతిగా తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. అందుకు బదులుగా ఆరోగ్యకరమైన పానీయాలను తాగాల్సి ఉంటుంది. అలాంటి వాటిల్లో బాదం టీ కూడా ఒకటి. బాదం పాలతో లేదా బాదం పొడితో బాదం టీని తయారు చేస్తారు. ఇది రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా బయట కాకుండా ఇంట్లో బాదం టీని తయారు చేసి తాగితే దాంతో అనేక లాభాలను పొందవచ్చు. బాదంపప్పును పోషకాలకు గనిగా చెబుతారు. అందువల్ల బాదం టీ ని తయారు చేసి తాగితే రుచికి రుచి, పోషకాలకు పోషకాలను పొందవచ్చు.



**చర్మ సంరక్షణకు..**

బాదంపప్పులో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్గా పనిచేస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. విటమిన్ ఇ శరీర రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. క్యాన్సర్ కణాలను నాశనం చేసే శక్తి విటమిన్ ఇ కి ఉంటుంది. ఇది చర్మాన్ని సైతం సంరక్షిస్తుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలను తొలగిస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు.

**మెదడు ఆరోగ్యానికి..**

బాదంపప్పులో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే వారు బాదం టీని తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఈ టీని చక్కెర లేకుండా సేవిస్తే షుగర్ లెవల్స్ను కంట్రోల్లో ఉంచుకోవచ్చు. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. బాదంపప్పులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పప్పులో పాలీ అన్శాచురేటెడ్, మోనో అన్శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి రక్త నాళాల్లో ఉండే కొవ్వును కరిగిస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించవచ్చు.

**ఎముకల దృఢత్వానికి..**

ఈ టీని తాగితే ఫైబర్ కూడా అధికంగా లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది. కొందరు భోజనం చేసిన తరువాత టీ తాగుతుంటారు. అది తాగితే అసిడిటీ వస్తుంది. కానీ బాదం టీని సేవిస్తుంటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్ సమస్య తగ్గుతుంది. అజీర్తి నుంచి బయట పడవచ్చు. ఈ టీలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. బాదం టీలో అనేక బి విటమిన్లు ఉంటాయి. ఇవి మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్గా ఉండేలా చేస్తాయి. బాదంపప్పులో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. కనుక మీరు రోజూ తాగే టీ, కాఫీలకు బదులుగా బాదం టీని తాగితే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

# బిల్‌గేట్స్ పర్యటనతో ఏపీకి పెరిగిన ప్రాధాన్యత

అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ పర్యటన రాష్ట్రానికి ప్రాముఖ్యతను తెచ్చిపెట్టింది. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. అమరావతి పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌కు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం ఆనందంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి బిల్‌గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పేదరిక నిర్మూలన వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు విశేషమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యానికి చూపుతున్న నిబద్ధతను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించబోతోందని పేర్కొన్నారు. విద్యారంగంలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంలో సహాయపడుతుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ ఆధారిత విద్య, డిజిటల్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన వంటి విధానాలు విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో కీలకంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో కీలక పాత్ర పోషించబోతోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గేట్స్ ఫౌండేషన్ అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించడం, టెక్నాలజీ ఆధారిత ఆరోగ్య సేవలను అందించడం వంటి అంశాల్లో భాగస్వామ్యం కీలకమని అన్నారు. వ్యవసాయ రంగంలో కూడా గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. టెక్నాలజీ ఆధారిత వ్యవసాయం, డ్రోన్ వినియోగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పంటల విశ్లేషణ వంటి విధానాలు రైతుల ఆదాయాన్ని పెంచడంలో సహాయపడతాయని చెప్పుకొచ్చారు. వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చడంలో ఈ భాగస్వామ్యం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. బిల్‌గేట్స్ అమరావతి పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న టెక్నాలజీ ఆధారిత పాలన, అభివృద్ధి కార్యక్రమాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర, స్థిర అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతోందని వివరించారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం కీలకమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# సెంట్రల్ వర్సిటీ ల్యాప్‌టాప్ చోరీ కేసు




## ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ల్యాప్‌టాప్‌ల చోరీ కేసును గచ్చిబౌలి పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. సీఆర్ రావు ఏఐఎమ్ఎస్‌సీఎస్ విభాగం టార్గెట్‌గా చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. చోరీలో కూకట్‌పల్లికి చెందిన రేగుల చంద్రశేఖర్ (30) ప్రధాన నిందితుడిగా గుర్తించారు. మిగిలిన ఇద్దరు సాయి చరణ్ (19), అశ్విన్ రావు (19)లను అరెస్ట్ చేశారు. వీరిద్దరూ విద్యార్థులే. యూనివర్సిటీ భద్రతా వ్యవస్థ గురించి సరైన అవగాహనతో, అర్ధరాత్రి సమయంలో దుండగులు లోపలికి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలతో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేసి.. నిందితులను గుర్తించి, అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి సుమారు 60 ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే చోరీకి ఉపయోగించిన 2 కార్లు, 3 సెల్ ఫోన్లను కూడా సీజ్ చేశారు. ఈ కేసులో నిందితులను రిమాండ్‌కు తరలించారు గచ్చిబౌలి పోలీసులు. యూనివర్సిటీ క్యాంపస్‌లో భద్రతా లోపాలపై కూడా దృష్టి సారించి తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

# పాలనలో మెరుగైన సేవలే లక్ష్యం




అమరావతి, నేటిధాత్రి:
మానవవనరులన్నీ మెరుగుపరిచేందుకు సేవ చేయాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. పరిపాలనలో వేగాన్ని, వ్యాపార సౌలభ్యాన్ని ఆర్టీజీఎస్ అందిస్తోందని చెప్పారు. ప్రత్యక్షంగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. 1990లో బిల్ గేట్స్‌ను కలిసినప్పుడు సాంకేతికత ద్వారా పౌరసాధికారత సాధ్యమనే స్ఫూర్తి వచ్చింది. నాటి ఆలోచనలే ఇవాళ టెక్నాలజీ ఆధారిత పరిపాలనకు బాటలు వేశాయి. ఆర్టీజీఎస్ ద్వారా ఇవాళ పలు కార్యక్రమాల ప్రదర్శన సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి గేట్స్ ఫౌండేషన్ చూపుతున్న నిబద్ధతకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల బలోపేతానికి గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం సంతోషంగా ఉందన్నారు. సమగ్ర స్థిర అభివృద్ధి కోసం ఫౌండేషన్ సహకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎదురు చూస్తోందని పవన్ తెలిపారు. సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చిన గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించిన సంగతి తెలిసిందే. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని ఆయన పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు.

# బిల్‌గేట్స్‌కు ఆహ్వానం పలకడం ఆనందం



అమరావతి, నేటిధాత్రి:
గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. బిల్ గేట్స్‌కు అమరావతి హృదయపూర్వక స్వాగతం పలుకుతోందని ఆయన పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను సహచర మంత్రులతో కలిసి సాదరంగా స్వాగతించడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తో ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, సాంకేతిక ఆధారిత పరిపాలన రంగాల్లో భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసే అంశాలపై సచివాలయంలో చర్చిస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ప్రజలకు పటిష్టమైన, అత్యంత ప్రభావం కలిగించే పరిష్కారాలను అందించేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో సన్నిహితంగా పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ ఎదురు చూస్తోందని మంత్రి లోకేశ్ తెలిపారు. గన్నవరం ఎయిర్‌పోర్టులో సహచర మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్‌లతో కలిసి బిల్ గేట్స్‌ను మంత్రి లోకేశ్ స్వాగతించారు.

# హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?’



## చంద్రబాబును పలకరించిన గేట్స్

అమరావతి, నేటిధాత్రి:
గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ స్వాగతం పలికారు. సోమవారం ఏపీ పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్.. అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిల్ గేట్స్‌ను ఆహ్వానించారు. చంద్రబాబును చూడగానే బిల్ గేట్స్ ఆత్మీయంగా పలకరించారు. 'హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?’ అంటూ సీఎం చంద్రబాబును అడిగారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి.. తన మంత్రివర్గ సహచరులను, సీఎస్ విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు పరిచయం చేశారు. ఆపై రియల్ టైమ్ గవర్నెన్స్ సేవలను బిల్ గేట్స్ పరిశీలించారు. ఆపై బిల్ గేట్స్ సహా గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి, మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు సమావేశమయ్యారు. రాష్ట్రంలో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో చేపట్టిన సంస్కరణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. మెడ్ టెక్, డయాగ్నస్టిక్స్ సేవలు, సాంకేతిక సాగు సహా తదితర ప్రాజెక్టుల గురించి వివరించనున్నారు సీఎం, అధికారులు. ప్రత్యేకించి గేట్స్ ఫౌండేషన్ సహకారంతో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు గురించి సర్కార్ వివరించనుంది. సమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, సవిత, అనిత, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్, కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, సత్య కుమార్ యాదవ్, గుమ్మడి సంధ్యారాణి, పొంగూరు నారాయణ హాజరయ్యారు. అలాగే, వివిధ శాఖల విభాగాధిపతులు వర్చువల్‌గా సమావేశానికి హాజరయ్యారు.

# ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్న గేట్స్

## మంత్రులు, అధికారుల ఘన స్వాగతం



అమరావతి, నేటిధాత్రి:
గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తోపాటు ఆయన ప్రతినిధి బృందం సోమవారం ఉదయం ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. అంతకు ముందు పొగ మంచు కారణంగా దాదాపు 15 నిమిషాలపాటు.. బిల్స్ గేట్స్ ప్రతినిధుల బృందం ప్రయాణిస్తున్న విమానం గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఏటీసీ అనుమతి ఇవ్వడంతో గన్నవరం ఎయిర్ పోర్టులో విమానం ల్యాండ్ అయింది. ఇక బిల్ గేట్స్ ప్రతినిధి బృందంతోపాటు స్వాగతం పలికిన మంత్రులు, అధికారుల బృందం వెలగపూడిలోని సచివాలయానికి ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరారు. సచివాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు వీరికి స్వాగతం పలకనున్నారు. అనంతరం బిల్ గేట్స్ ప్రతినిధి బృందంతో వారంతా సమావేశం కానున్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు విస్తరించే అంశంపై వీరంతా చర్చించనున్నారు. ఆ తర్వాత ఆర్టీజీఎస్ కేంద్రానికి చేరుకుని.. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని బిల్ గేట్స్ ప్రతినిధి బృందం పరిశీలించనుంది. రియల్ టైమ్ గవర్నెన్స్ విధి విధానాలు, ఫలితాలను ఈ సందర్భంగా బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించనున్నారు. అలాగే గేట్స్ బృందంతో సీఎం, మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశం కానున్నారు. ఇందులో స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో చేపట్టిన సంస్కరణలపై సీఎం
ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న మెడ్ టెక్, డయాగ్నస్టిక్స్ సేవలు, సంజీవని తదితర ప్రాజెక్టులను బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు వివరిస్తారు. బిల్ గేట్స్‌కు చెందిన గేట్స్ ఫౌండేషన్ సహకారంతో సంజీవని ప్రాజెక్ట్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఉండవల్లి సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో బిల్ గేట్స్ బృందం పర్యటించనుంది. అక్కడ డ్రోన్లు, ఏఐ టెక్నాలజీ సహకారంతో చేపట్టే సాగు విధానాన్ని ఈ బృందం పరిశీలించనుంది. ఈ బృందం వెంట సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులు, అధికారులు ఉండనున్నారు.

# కామారెడ్డి ఛైర్‌పర్సన్‌గా ఇప్ప ఉమారాణి

కామారెడ్డి, నేటిధాత్రి:
కామారెడ్డి మున్సిపాలిటీ ఛైర్మన్ ఎన్నికల్లో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి గెలిచిన ఇప్ప ఉమారాణిని ఛైర్ పర్సన్ పీఠం వరించింది. ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఇప్ప ఉమారాణి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ ఛైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేది లేదంటూ కామారెడ్డిలోని బీఆర్ఎస్ పార్టీ నేతలు తేల్చి చెప్పారు. దాంతో తాజాగా పార్టీలో చేరిన ఇప్ప ఉమారాణి పేరును కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించింది. మరోవైపు వైస్ ఛైర్మన్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ నేతలు



కోరారు. కాసర్ల గోదావరి వైస్ ఛైర్మన్ పదవి దక్కించుకున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రం అంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే రోజు కేసీఆర్ పుట్టిన రోజు అని బీఆర్ఎస్ నేత తలసాని సాయికిరణ్ యాదవ్ అన్నారు. ఆయన గాంధేయ మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని ధించిన నాయకుడని కొనియాడారు. తెలంగాణభవన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెచ్చిన తెలంగాణను పదేండ్లలో దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్ళిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. తెలంగాణ జాతిపితగా కేసీఆర్‌ను గౌరవవిస్తారని, రేపు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుట్టినరోజు ఘనంగా జరుపుతున్నామని తలసాని సాయికిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్, హరీష్ రావుతోపాటుగా తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితర సీనియర్ నేతలు అందరూ పాల్గొంటారని చెప్పారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ 72వ పుట్టినరోజు సందర్భంగా 72 కిలోల కేక్ కటింగ్ ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రావణ కాష్టంగా మారిందని సాయికిరణ్ అన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీ ఎన్నికలకు ఏ ముఖ్యమంత్రి కూడా ప్రచారం చేసిన దాఖలాలు లేవని అన్నారు. ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ పార్టీకి 42 శాతం ఓటు షేర్ వచ్చిందని చెప్పారు. రేవంత్ రెడ్డి ఆయన జీవిత కాలంలో మళ్ళీ ముఖ్యమంత్రి కాలేడని అన్నారు. రౌడీయిజం ఎన్నో ఏండ్లు సాగదని వ్యాఖ్యానించారు. పదేండ్లు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలా తాము కూడా వ్యవహరిస్తే ఆ పార్టీ ఉండేదే కాదన్నారు. కేసీఆర్‌ను తక్కువ చేసి మాట్లాడినంత మాత్రాన ఆయన పవర్ తగ్గదని, ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉంటారని అన్నారు. గాంధేయ మార్గంలో ఉద్యమం ఎలా చెయ్యాలో కేసీఆర్ తమకు నేర్పించారని చెప్పారు. ఉద్యమాలు తమకు కొత్తకాదని, తమ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొంటామని అన్నారు. తెలంగాణ భవన్‌లో డప్పు వాయిద్యాలతో కోలాహలంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు జరుగుతాయని తలసాని సాయికిరణ్ చెప్పారు. బీఆర్ఎస్ శ్రేణులు గ్రేటర్ హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో స్థానికంగా తమ కార్యక్రమాలు ముగించుకొని తెలంగాణ భవన్‌కు రావాలని కోరారు.

# కాంగ్రెస్ తీరు దుర్మార్గం



కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ పట్టణ మేయర్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుసరించిన తీరుపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల తీర్పును పక్కనబెట్టి కాంగ్రెస్ కుట్రలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక విషయంలో అధికారాన్ని దుర్వినియోగం చేసి బీజేపీకి మేయర్ పదవి రాకుండా అడ్డుకుందని మండిపడ్డారు. బీజేపీ బలపడుతున్నందుకే కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు. ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని పేర్కొన్నారు. తాను ప్రధాని నరేంద్ర మోదీకి మాటిచ్చానని, కరీంనగర్‌లో బీజేపీని గెలిపించి తన హామీని నిలబెట్టుకున్నానని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఎప్పటికీ బీజేపీతోనే ఉంటారని, భవిష్యత్తులో కూడా పార్టీ విజయాలను కొనసాగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. బలం లేని చోట కూడా కాంగ్రెస్ కుట్రలకు తెరలేపిందన్నారు. ప్రలోభాలతో కార్పొరేటర్లను వశపరచుకునే ప్రయత్నం చేసిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నీతిమాలిన పనులను ఆయన తప్పుపట్టారు. కాగా, కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ దక్కించుకుంది. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో ఆ పార్టీ నేత కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కూడా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు అనే వ్యక్తి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు. మేయర్ పదవిని సాధించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు.

# తొర్రూరులో ఇరు వర్గాల బాహాబాహీ

మహబూబాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో మేయర్లు, డిప్యూటీ మేయర్‌లు, మున్సిపల్ ఛైర్మన్‌లు, వైస్ ఛైర్మన్‌ల ఎన్నిక పక్రియ కొనసాగుతున్న వేళ పలుచోట్ల తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. స్పష్టమైన మెజారిటీ ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఎన్నిక సజావుగా సాగుతోంది. కానీ హంగ్ వచ్చిన పలు మున్సిపాలిటీల్లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఆయా మున్సిపాలిటీల్లో పాగా వేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తులకుపైఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలో పలు మున్సిపాలిటీల్లో ఘర్షణలు, ఆందోళనలు జరిగాయి. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. అక్కడ బీఆర్ఎస్‌కు మెజారిటీ వచ్చినా ఎక్స్‌అఫీషియో మెంబర్ల ఓట్లతో బలాలు సమానం అయ్యాయి. దాంతో ఇక్కడ డ్రా తీసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఎంపిక చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు భారీ మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని పోటాపోటీగా నినాదాలు చేశారు. ఫలితంగా పరిస్థితి ఉద్రిక్తమై రెండు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్యాలయానికి చేరుకోగా.. ఎర్రబెల్లి పీఏపై కొంతమంది కాంగ్రెస్ కార్తకర్తలు దాడికి పాల్పడ్డారు. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డులు ఉండగా.. బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 చోట్ల గెలుపొందాయి. ఇక్కడ ఎక్స్‌అఫీషియో ఓట్లు కీలకంగా మారాయి. ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలిద్దరూ కాంగ్రెస్ మద్దతుదారులు కావడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ బలాబలాలు సమానంగా మారాయి. దాంతో డ్రా ద్వారా ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. ఇదిలావుంటే వరంగల్‌లో ఎక్స్‌అఫీషియో సభ్యురాలిగా కావ్య పేరు ఉందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. దీనిపై చట్టపరంగా ముందుకెళ్తామని ఆ పార్టీ చెబుతోంది. ఇదిలావుంటే బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తొర్రూరులో ఓటు హక్కు వినియోగించుకునేందుకు రాగా.. అధికారులు అడ్డుకున్నారు. రాజ్యసభ సభ్యులు తమకు ఓటు ఉన్న ప్రాంతంలోనే ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఆయనను ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఓటు వేసేందుకు అనుమతించ లేదు. దాంతో ఆయన ఈ అంశంపై కోర్టుకు వెళ్తానని చెప్పారు. దీంతో మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల వేళ తొర్రూరులో హైటెన్షన్ నెలకొంది.. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఇరు పార్టీల శ్రేణుల వ్యతిరేక నినాదాలతో మున్సిపల్ ఆఫీసు ప్రాంగణం హోరెత్తుతోంది. భారీ జనసమీకరణకు ప్లాన్ చేసింది బీఆర్ఎస్. ఈ క్రమంలో మున్సిపల్ ఆఫీసు దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. ఇరు వర్గాలు వ్యతిరేక నినాదాలు చేస్తూ పోలీసులను సైతం తోసుకుంటూ మున్సిపల్ ఆఫీసు లోపలికి వెళ్లే ప్రయత్నం చేయడంతో పరిస్థితి అదుపు తప్పనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్ అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. ఎవ్వరు కూడా అక్కడ ఉండకుండా వెనక్కి పంపించారు. అక్కడే ఉంటే లాఠీ చేయాల్సి వస్తుందని కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలను హెచ్చరించారు. అలాగే అక్కడికి వచ్చిన యశశ్విని రెడ్డి అత్త ఝాన్సీరెడ్డిని కూడా ఎస్పీ వెన్నక్కి పంపించారు. ఆమె కారు దిగకుండానే వెనక్కి వెళ్లిపోయారు. ఎర్రబెల్లి దయాకర్ రావు మాత్రం మున్సిపల్ ఆఫీసుకు అనుమతించారు.

# కరీంనగర్‌పై బీజేపీ జెండా

- మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఎన్నిక
- డిప్యూటీ మేయర్‌గాసునీల్ రావు ఎంపిక
- బీజేపీకి లాభించిన బీఆర్ఎస్ తటస్థ వైఖరి

కరీంనగర్, నేటిధాత్రి:
తీవ్ర ఉత్కంఠ రేపిన కరీంనగర్ కార్పొరేషన్‌ను భాజపా దక్కించుకుంది. మేయర్ పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ వేసిన పాచిక పారలేదు. దీంతో కరీంనగర్ పట్టణ మేయర్‌గా ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠాన్ని కమలదళం కైవసం చేసుకుంది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటించారు. మేయర్ పీఠాన్ని దక్కించుకోవడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో భాజపా అత్యధికంగా 30 స్థానాల్లో గెలిచి నప్పటికీ మ్యాజిక్ సంఖ్యను చేరుకొని పీఠాన్ని కైవసం చేసుకుంటుందా.. అనే విషయంలో సందిగ్ధత కొనసాగింది. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ రెండ్రోజుల క్రితం ధీమా వ్యక్తం చేసినా ఆదివారం చోటుచేసుకున్న పరిణామాలు ఆసక్తిని రేపాయి. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం, ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్(ఏఐఎఫ్‌బీ) సభ్యులు, స్వతంత్రులు కలిసి ఎలాగైనా కార్పొరేషన్‌ను తమకు అనుకూలంగా మలచుకోవాలనే విధంగా చక్రం తిప్పారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ నగర శివారులోని ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు నిర్వహించారు. మేయర్ పదవి కోసం ఇరువర్గాలు భాజపా, కాంగ్రెస్ మధ్య సంఖ్యాపరంగా దోబూచులాట కొనసాగింది. చివరికి మేయర్ పీఠాన్ని భాజపా దక్కించుకోవడంతో ఉత్కంఠకు తెరపడింది. ఈ ఎన్నికలో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థికి 21 మంది కార్పొరేటర్లు మద్దతు పలికారు. బీఆర్ఎస్ తటస్థంగా వ్యవహరించింది. బీఆర్ఎస్ ఎటువైపు మొగ్గు చూపకుండా తటస్థంగా ఉండటంతో, బీజేపీ అభ్యర్థి 34 ఓట్లతో విజయం సాధించారు. దీంతో మొదటి సారి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ దక్కించుకుంది. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లు ఉండగా.. బీజేపీ 30 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 14 స్థానాలు, బీఆర్ఎస్ 9 స్థానాలు, స్వతంత్రులు 8 స్థానాలు, ఎంఐఎం 3 సీట్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రెండు స్థానాల్లో విజయం సాధించాయి. ఇక్కడ ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఈ ఫలితాలతో హంగ్ నెలకొన్నప్పటికీ.. స్వంతంత్రులు, ఇతరుల అభ్యర్థులతో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకుంది.

# శాస్త్రోక్తంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి చక్రస్నానం

## ధ్వజావరోహనంతో ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు..

చంద్రగిరి(నేటి ధాత్రి:
మండలంలోని శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్( నాని) సుధా రెడ్డి దంపతులు, అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు. సోమవారం ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఉదయం 9 నుండి 9.55 గంటల వరకు పుష్కరిణి ఎదురుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 9.55 గంటలకు చక్రస్నానం ఘనంగా జరిగింది. ముందుగా కంకణ బట్టార్ బాలాజీ రంగాచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించి చక్రస్నానం కార్యక్రమం చేపట్టారు. ఇందులో విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపనిషత్తులు , దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే వేదాలను టీటీడీ వేదపారాయణదారులు పారాయణం చేశారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.

లోకం క్షేమార్థం

తొమ్మిదిరోజుల ఉత్సవాలలో జరిగిన అన్ని సేవలూ సఫలమై -- లోకం క్షేమంగా ఉండడానికి , భక్తులు సుఖశాంతులతో ఉండడానికి -- చక్రస్నానం నిర్వహించారు. ఎవరైతే బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకుంటారో వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారు. సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసాయి.
ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్, రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధన శేఖర్, ముని శంకర్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల విశేషాలు

ఆలయంలోని పోటులో శ్రీ వంశీస్వామి, శేషస్వామి ఆధ్వర్యంలో రోజుకు దాదాపు 20 వేల మంది భక్తులకు పది రకాల ప్రసాదాలు తయారుచేసి పంపిణీ చేశారు. గరుడసేవ, రథోత్సవం, చక్రస్నానం వంటి పర్వదినాలలో 25 వేల నుండి 30 వేల మందికి ప్రసాదాలు అందించారు. ప్రజాసంబంధాల విభాగం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల విశేషాలను మీడియా ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు అందజేశారు. రోజుకు 100 మంది చొప్పున శ్రీవారి సేవకులు భక్తులకు సేవలందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ వైద్య విభాగం ఆధ్వర్యంలో వెయ్యి మందికి, ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో 1500 మందికి వైద్యసేవలందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బ్రహ్మోత్సవాల్లో సరాసరి రోజుకు 7 వేల పైచిలుకు భక్తులకు టిటిడి మరియు దాతల సహకారంతో ప్రతిరోజూ అన్నప్రసాదాలు అందించారు. గరుడసేవ రోజున విరివిగా పంపిణీ చేశారు. ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తొమ్మిది రోజులకు గాను 9 టన్నుల పుష్పాలు, 50వేలు కట్ ఫ్లవర్స్ వినియోగించారు. 60 మంది సిబ్బంది నిరంతరాయంగా సేవలందించారు. స్నపనతిరుమంజనం, వసంతోత్సవం లాంటి ప్రత్యేక సందర్భాల్లో బెంగళూరు, చెన్నై నుంచి వివిధ రకాల పుష్పాలతో రూపొందించిన మాలలు తెప్పించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీనివాస మంగాపురం ఆలయ వెలుపల, లోపులతో పాటు పరిసర ప్రాంతాల్లో, ప్రధాన కూడళ్లలో ఆకట్టుకునేలా రంగురంగుల ఎల్ ఈ డి విద్యుత్ దీపాలు, భక్తి భావాన్ని పెంచేలా లైటింగ్ డిజైన్లు, భక్తులకు ఆహ్వానం పలికేలా అలంకరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి.
టీటీడీ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ప్రతి రోజూ 75 మంది పారిశుధ్య కార్మికులతో ఆలయం, పోటు, ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచారు. గరుడసేవ, రథోత్సవం, చక్రస్నానం వంటి ప్రత్యేక దినాలలో 25 మంది అదనపు సిబ్బంది సేవలందించారు. టిటిడి సెక్యూరిటీ, పోలీస్ విభాగం, ఇతర శాఖలు విశేషంగా సేవలు అందించారు. అన్ని శాఖల సమన్వయంతో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు...

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999